ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74083.

ఉదయం ** Regd: A-394.

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110297

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగు వరకు		
కంట్రాక్టు	కాలం అంగు 15	4-00
100 అం. 12 నెలలు	"	3-00
కంపెనీలు, సెండరు, కోర్టు నోటీసులు	"	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-00

సంపుటి: 2 సంచిక: 168 ★ సికిందరాబాద్, 2-4-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

దేశ స్వాతంత్ర్య పరిరక్షణే వైమానిక దళం ప్రధాన లక్ష్యం

పరులు దాడిజరపనిదే సైనికచర్యకు దిగబోమని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

నగరంలో త్వరలోనే విమాన చోదన శిక్షణ సంస్థ నెలకొల్పనున్నట్టు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఏరకమైన సైనిక కూటమిలోనూ ప్రవేశించడానికి, భారత దేశం అభిలషించదనీ, ఇతరులు ఎవరైన మనపై దాడికి తలపడితే తప్ప సైనికచర్యకు పూనుకోవడం కూడా మన అభిమతం కాదనీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి ఉదయం ఇక్కడ ఉద్ఘాటించారు.

భారత వైమానిక దళ 29 వ వార్షికోత్సవ సందర్భంలో ఇక్కడి వైమానిక దళ కేంద్రంవద్ద ఏర్పాటయిన ఉత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమీనన్ పైవిధంగా అన్నారు.

వింగ్ కమాండర్ జి. డబ్ల్యు. జాయిస్ నాయకత్వాన వైమానికదళం సమర్పించిన వందనాన్ని శ్రీ మీనన్ నేటి ఉదయం స్వీకరించారు.

కాంపైరీ విమానాల రెండు వర్గాలు క్రిందకుదగి వందనం సమర్పించడం నేటి పెరేడ్ లో పేర్కొనదగిన అంశం. పెరేడ్ జరుగుతున్న సందర్భంలో ఒకసారి. మామూలుగా వందన స్వీకారం స్వీకరిస్తున్నప్పుడు మరొకసారి. ఆ విమానం వందనం చేసింది.

అతిస్వల్పంగా ప్రారంభమై గత 14 సంవత్సరాలలోనూ భారత వైమానిక దళం నేడు బహ్మాండంగా అభివృద్ధి చెందినదనీ, యూరప్ నుంచీ ఆస్ట్రేలియా వరకు గల దళాలలోకెల్లా నేడు భారత వైమానికదళం పెద్దదనీ అన్నారు.

దేశ సంరక్షణ ఈ దళం ప్రాథమిక మిక లక్ష్యమనీ, భారతదేశ సార్వభౌమాధికారాన్ని సంరక్షించడం దాని కర్తవ్యమనీ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పౌరులకు తోడు పడడం, విశ్వశాంతికై కాంగోలోవలె బాధ్యతలు స్వీకరించడం మొదలయినవి కూడా వారి కర్తవ్యమన్నారు.

నేడు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు భారత రక్షణ దళాలకు సువిదితమే నన్నారు.

సాయుధ దళాల అవశ్యకత లేని రోజుకూడా వస్తుందని, అయితే జాతి విషయాలు కొనసాగినంత కాలం ఉండాలనీ అన్నారు.

భారత సైనిక దళాలలోని మూడు విభాగాలుగా పైరుధ్యాలు కాకపోవడం ఆనందదాయక మన్నారు.

విమానాలను నిర్మించే ఖ్యాతికూడా భారత వైమానిక దళానికే దక్కుతుందనీ, తగు అవకాశాలు లేనప్పటికీ ఇంతవరకూ నెలకొల్పిన కాన్పూర్, పూన, బెంగుళూరు కేంద్రాలలో వైమానిక దళ అధికారులు విమానాల తయారీకి తోడ్పడుతున్నారన్నారు.

సాంకేతిక శిక్షణకై విదేశాలకు వంపడం జరుగుతున్నదన్నారు. విమానాల నిర్మాణంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి తోడ్పడుతున్న సాంకేతిక నిపుణులను అభినందించాలి.

వైమానిక శిక్షణకు హైద్రాబాదు కేంద్రంలోనీ, ఈ కేంద్రం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తున్నదని అభినందించారు.

వైమానిక శిక్షణ కళాశాల నొకదానిని అది తన ఖాతాలో ఇక్కడ నెలకొన నున్నదని శ్రీ మీనన్ వెల్లడించారు. నేటి సాయంత్రం ప్రారంభం కానున్న డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ లేబరేటరీతో కళాశాల ఏర్పాటుకు నాంది అవుతుందన్నారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి, ప్రధాని వైమానిక దళాధిపతులు పంపిన సందేశాలను స్క్వాడ్రన్ కమాండర్ గ్రూప్ కెప్టెన్ ఎస్. డబ్ల్యు. జాన్ చదివారు.

ఈ ఉత్సవాన్ని తిలకించిన వారిలో విద్యామంత్రి శ్రీ సి.వి.జి. రాజు, ప్రిన్స్ ముకర్రంజా, గ్రూప్ కెప్టెన్ సుబ్బయ్య, సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ ఎస్. కె. గురుస్వామి ప్రభృతులున్నారు.

పెరేడ్ అనంతరం ఎన్.సి.సి. అభ్యర్థులు విమాన చోదకత్వ ప్రదర్శన నిర్వహించారు.

డకోటా విమానం ఒకటి పైనుంచి పిల్లలకు తీపి వస్తువులను వేసింది. గాలి గుమ్మటాలకు కట్టిన రంగుల ప్యారెట్లతో ఈ తీపి వస్తువులను క్రిందకు వేశారు.

వైమానికదళ కేంద్ర ప్రథమ మహిళ శ్రీమతి జాన్ నాయకత్వాన సిబ్బంది శ్రీయుతులు, పిల్లలూ సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

భూగర్భంలో అమెరికా అణ్వాస్త్ర పరీక్ష

వాషింగ్టన్ ఏప్రిల్ 1

నెవాడాలోని ప్రయోగ కేంద్రంలో అమెరికా నిన్న భూగర్భంలో స్వల్ప శక్తిగల ఒక అణ్వస్త్రాన్ని పరీక్షించినట్టు అమెరికా అణుశక్తిసంస్థ ప్రకటించినది.

విజయనగరంప్రాంతంలో భూకంపనాలు

ప్రముఖ భరితంకావని అసెంబ్లీలో శ్రీవంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 1

భూగర్భంలో సంభవించే మార్పులు పరిశీలనగా గత ఒకటిన్నర శతాబ్దం నుంచి విజయ నగరం స్వల్పమైన కంపనలకు గురిఅవుతున్నదనీ, అయితే దీనివల్ల ప్రమాదం లేదని రుజువైనదనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అసెంబ్లీలో నిన్న తెలియజేశారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ భారత భూగర్భ పరిశోధకులు ఫాఫెనర్ మాహాదేవన్ దీనిపై పరిశోధనజరిపి ప్రమాదం లేదని తెలియజేశారని ముఖ్య మంత్రి అన్నారు.

ప్రధాని ఆరోగ్యస్థితి మెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1.

భారత ప్రధాని నెహ్రూ ఆరోగ్య పరిస్థితినేడు కొంత మెరుగుగాఉంది. నేడు 99 డిగ్రీల మాత్రమే జ్వరం ఉన్నట్లు డాక్టరు ప్రకటించారు. పైద్యులసలహాపై ఆయన విశ్రాంతి తీసుకొంటున్నారు.

దేశసేవ చేయుండి
పొదుపుచేసి
ఐశ్వర్యవంతులు కండి

ఇది చక్కని పెట్టుబడి
నేషనల్ ప్లాన్ సేవింగ్స్ సర్టిఫికెట్లు

వివరాలు
ఏ పోస్టాఫీసులోనైనా పొందవచ్చును

8 ఏళ్ళ బాలునికి రోటోడైన్ మాడల్ విమానం

లండన్, ఏప్రిల్ 1

వెస్ట్‌లాండ్ రోటోడైన్ విమానాన్ని పిర్యూమించ దలచినట్లు తెలిసి 8 ఏండ్ల కుర్రాడు మార్క్ లాటిమర్ తాను దాన్ని 14 మిల్లింగులకు 6 పెన్నీలకు కొనడానికి సిద్ధంగా ఉన్నట్లు బెర్క్‌షైర్‌లోని వైట్ వాల్టామ్‌వద్ద ఇండెరాయల్ వైమానిక దళ స్థావరానికి వ్రాశాడు. విమానాలను అభివృద్ధి చేసేందుకు 11,000,00 పౌనులు ఖర్చుపెట్టిన యీ ఎయిర్ షోర్సు స్టేషన్ దీన్ని నిరాకరించవలసి వచ్చింది. కాని మార్క్‌ను మరింత నిరుత్సాహ పరచలేదు. అక్కడ ఉన్న భాగాలను సేకరించి రోటోడైన్ మాదిరిని యీ పిల్లవాడికోసం తయారు చేశారు.

"దేశావసరాలకోసం విదేశాలపై ఆధారపడరాదు"

ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ లాబొరేటరీకి ప్రారంభోత్సవం చేస్తూ మీనన్ ఉద్ఘాటన

హైదరాబాదు ఏప్రిల్ 1

హైదరాబాదు పొలిమేరలలో గల చాంద్రాయణ గుట్ట వద్ద ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ లాబొరేటరీకి భారతరక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేటి సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. ప్రముఖులైన ఆహ్వానితులు అనేకమంది హాజరైన ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్రం ఇట్టి పరిశోధనాలయాన్ని నెలకొల్పడం ఇదే ప్రథమం.

రక్షణశాఖ అవసరమైన మౌలిక ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయడానికి, అదనాత్మకమైన పరిశోధనలో కొత్తపుంతలు త్రొక్కుటకు ఈ లాబొరేటరీ కృషి చేస్తుంది.

రక్షణశాఖ శాస్త్రవేత్తలలో దాక్టర్ యస్. భగవంతం అధ్యక్షతన ఏర్పాటైన పరిశోధన, అభివృద్ధి సంస్థలను ఎలక్ట్రానిక్స్ విభాగంలో అంతర్భాగంగా ఈ లాబొరేటరీ పనిచేస్తుంది.

శ్రీ మీనన్ ఈ లాబొరేటరీకి ప్రారంభోత్సవం చేస్తూ, తనకు కావలసిన అవసర పరికరాలకోసం, అవి పెద్దవైనవటికి, చిన్నవైనవటికీ, భారతదేశం విదేశాల నుంచి తెప్పించుకోడానికి ఎదురు తెన్నులు చూస్తూ కూర్చోలేదనీ, స్వయంగా దేశంలోనే ఈ పరికరాలను ఉత్పత్తి చేయడానికి కృషి చేయాలనీ ఉద్ఘాటించారు, మరికొన్ని సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఇట్టి లాబొరేటరీలు మరికొన్ని నెలకొల్పబడగలవనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

అంతకుముందు శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇట్టి లాబొరేటరీని నెలకొల్పడం ఆంధ్ర ప్రజలకు అత్యంత ఆనందదాయకమైన విషయమని అన్నారు.

దాక్టర్ భగవంతం మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంకా స్థాపించ బడగల ఇట్టి లాబొరేటరీలకు ఇదినాంది ప్రస్తావన వంటిదని అన్నారు

శుక్రగ్రహంపై జీవరాహిత్యం

మాస్కో, ఏప్రిల్ 1

శుక్రగ్రహం ఉపరితల శీతోష్ణస్థితి 300 డిగ్రీలు సెంటిగ్రేడు (సుమారు 570 డిగ్రీలు ఫారన్‌హీట్) ఉన్నదనీ సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. శుక్రగ్రహంపై జీవరాసులు లేవని చెప్పడానికి ఇది మరొక నిదర్శనమని కజక్ స్టాన్ ఖగోళ భౌతిక పరిశోధనశాలకు చెందిన శాస్త్రజ్ఞుడు వాసిలి ఫేసెంకోవ్ నిన్న అన్నారు.

'విప్రనారాయణచరిత్రం' యక్షగానం

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి ప్రసారం

హైదరాబాదు, ఏప్రిల్ 1

ఆంధ్ర దేశపు కూచిపూడి నర్తకులు శ్రీ సిద్ధేంద్రయోగి దర్శకత్వం క్రింద యక్షగానంలో తర్ఫీదు పొంది అయన ఆజ్ఞానుసారం 14వ శతాబ్దంలో చానిని వృత్తిగా స్వీకరించారు. తెలుగు యక్షగానం ఆతరువాత తంజావూరు నాయకరాజుల మహారాష్ట్ర రాజుల ఆస్థానాలలో వర్ధిల్లి మేలటూరు, మైసూరులకు విస్తరించింది.

ఇరవైయవ శతాబ్దం ప్రారంభంలో యక్షగానం ఊడరళలో పుట్టా. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం కిశల మహా పునరుజ్జీవన ఫలితంగా అది పూర్వపు ఔన్నత్యాన్ని సాధించింది.

12గురు అళ్వారులు వైష్ణవ గురువులు లోకకైన విప్రనారాయణుడు ఆస్థాన నర్తకి దేవదేవిల కథ ఆధారంగా శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రత్యేకంగా రచించిన "విప్రనారాయణుని చరిత్రం" అనే కొత్త యక్షగానాన్ని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నాటక వారోత్సవ సందర్భంగా ఏప్రిల్ 2వ తేదీన రాత్రి 9 గం. 45 ని.ల నుంచి 11 గం. 15 ని.ల వరకూ ప్రసారం చేస్తుంది. కూచిపూడి నర్తక బృందంలో ఒకరైన శ్రీ చింతా కృష్ణమూర్తి సహకారంతో శ్రీ వి. రజనీకాంతరావు, శ్రీ వోలేటి వెంకటేశ్వర్లు ఈ యక్షగానానికి సంగీతం సమకూర్చారు. ఇందులో పాల్గొనువారు:

శ్రీ బాల మురళీకృష్ణ-విప్రనారాయణ, కుమారి ఎస్. గోపాలరత్నం-దేవదేవి, కుమారి వి.లక్ష్మి-మధురవాణి శ్రీ ఎమ్. వి. రమణమూర్తి - సూత్రధారుడు, శ్రీ చింతా కృష్ణమూర్తి, శ్రీ వి. కుమారస్వామి, శ్రీ వి. శీతారామ శర్మ, శ్రీ పి. సూర్యారావు, శ్రీ ఎస్.సి.వి. జగన్నాథాచారి, కుమారి ప్రియంవద, శ్రీమతి ఎస్. కనకం నటీనటులు.

ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలనుంచి ఈ కార్యక్రమం వినవచ్చు.

ఉభయ శాసన సభల సమావేశాలు

నిరవధికంగా వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 1

రాష్ట్ర అసెంబ్లీ నేడు నిరవధికంగా వాయిదాపడింది.

స్పీకరు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి సభను వాయిదావేస్తూ, సభాకార్యక్రమాన్ని నిర్వహించడంలో సభ్యుల సహకారం లభించినందుకు వారికి కృతజ్ఞత తెలియచేసి, నూతనసంవత్సర శుభాకాంక్షలు అందచేశారుకూడా,

సభ వాయిదావేముందు, ఆంధ్ర ప్రాంతంలో గ్రామపంచాయితీ సభ్యుల పదవీకాలాన్ని 1964 సంవత్సరం జూలై ఒకటివరకు పొడిగిస్తున్న బిల్లును సభవారు ఆమోదించారు.

కొత్తబిల్లును అనుసరించి పంచాయితీ ఎన్నికలు ఒక సంవత్సరంలోగా జరిపేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని పంచాయితీరాజ్ శాఖామంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి ప్రకటించారు.

ప్రస్తుతం ఆమోదించిన బిల్లు 1950వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీల చట్టానికి సవరణ ప్రతిపాదిస్తున్నది.

మంత్రి చెన్నారెడ్డి బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఈ సవరణను రాజకీయ ప్రయోజనాలకోసం ప్రవేశపెట్టారన్న ఆరోపణలను ఖండించారు.

దేశంలో పంచాయితీ రాజ్యాన్ని ప్రయోగాత్మకంగా అమలుపెడుతున్నారనీ, వెనుకటి శాసనసభ నెలకొల్పిన కమిటీ సూచనలను ప్రస్తుత సవరణలో పొందుపరచడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు.

బిల్లుపై క్లాజువారీ చర్చజరుగుతున్నప్పుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ బిల్లును ప్రజాభిప్రాయం కోరకు పంపాలని ఉద్దేశిస్తున్న సవరణను ఉపసంహరించుకున్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన శ్రీయుతులు గొట్టుముచ్చన్న, పి. రాజగోపాల నాయుడు సంయుక్తంగా ప్రతిపాదించిన సవరణను ఓటుకు పెట్టగా వీగిపోయింది.

సవరణకు ప్రతికూలంగా 81 ఓట్లు, అనుకూలంగా పదివోట్లు వచ్చాయి. కమ్యూనిస్టు సభ్యులు తటస్థంగా ఉండిపోయారు. పంచాయితీ సభ్యుల పదవీకాలం పొడిగింపును ఒక సంవత్సరానికి పరిమితం చేయాలని సవరణ ఉద్దేశం.

బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ, పంచాయితీల వ్యవహారంలో అధికార పక్షం బూటకపు ప్రజాస్వామ్యం నెలకొల్పిందనీ, గ్రామీణ ప్రాంతాలలో ధనికవర్గం ప్రాబల్యం నానాటికీ అధికమౌతున్నదనీ విమర్శించారు.

గ్రామ పంచాయితీలు, పంచాయితీ సమితులకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరుపాలని శ్రీ యస్. ప్రసాద్ (కమ్యూనిస్టు, ఇండిపెండెంటు డెమొక్రాటిక్ శాసన సభ్యుల సమాఖ్య) కోరారు.

శ్రీ జలగం వెంగళరావు (కాం) సవరణను బలపరుస్తూ, పంచాయితీ ఎన్నికలలో ఒక్క కమ్యూనిస్టులు మాత్రం పార్టీ తరపున పోటీ చేసి, గ్రామీణప్రాంతాలలో పార్టీ రాజకీయాలను ప్రవేశపెడుతున్నదని విమర్శించారు.

రాజకీయ కారణాలనుపురస్కరించుకొని పంచాయితీ ఎన్నికలను వాయిదా వేసినట్లు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆరోపించారు. పంచాయితీ సభ్యులకాల పరిమితి మూడేండ్ల నుంచి ఆయిదేళ్ళకు పెంచవలసిన ఆగత్యం లేదని ఆయన అన్నారు.

రాజకీయ పార్టీలు గ్రామాలలో పంచాయితీల ద్వారా ముఠాలను రెకెత్తించి, వర్గ సంఘర్షణకు దారితీసున్నవని శ్రీ గౌతు లచ్చన (స్వ. పా.) ఆరోపించారు.

శ్రీ వి. ముత్యాలరావు (కాం) బిల్లును బలపరచారు.

పంచాయితీ ఎన్నికలు జరుపాలని ప్రభుత్వానికి ఉద్దేశంలేనట్లు శ్రీ యు. మాల్యాద్రి (కమ్యూనిస్టు ఇండిపెండెంటు డెమొక్రాటిక్ శాసన సభ్యుల సమాఖ్య) అనుమానం ప్రకటించారు.

మైనరు పంచాయితీ ఎన్నికలలో కూడా రహస్య బ్యాలెట్ పద్ధతి ప్రవేశపెట్టాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సూచించారు.

కౌన్సిల్ వాయిదా

శాసన మండలిని కూడా నేడు నిరవధికంగా వాయిదా వేశారు. సమావేశం వాయిదా పడేముందు ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టానికి సంబంధించిన రెండు సవరణ బిల్లులను సభవారు ఆమోదించారు.

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం క్రింద కౌలుదార్లకు కల్పించిన రక్షణలను మరొక సంవత్సరం పాటు పొడిగించుటకు ఉద్దేశిస్తున్న సవరణ బిల్లును ప్రతిపాదించారు.

బిల్లుపై జరిగిన చర్చకు రెవిన్యూ మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి సమాధానం చెబుతూ, ఈ విషయంలో సమగ్ర శాసనం తయారు చేసేందుకు ప్రభుత్వం వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదిస్తుందని హామీ యిచ్చారు.

ప్రణాళికా శాఖా మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి గ్రామ పంచాయితీల సవరణ బిల్లు ప్రవేశ పెడుతూ, రాష్ట్రం మొత్తానికి వర్తించేటట్లు సమగ్ర శాసనాన్ని వచ్చేసమావేశంలో ప్రవేశ పెడుతారని ప్రకటించారు.

"మన సాయుధ దళాల మధ్య పొదుకున్న పొన్నిహత్యం యథాపూర్వం బలవత్తరంగా వుంటూ వుండడం ముదావహం"

వైమానికదళ దినోత్సవం

సాయుధదళ ప్రధానుల సందేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

దేశవ్యాప్తంగా నేడు జరుగనున్న వైమానికదళ దినోత్సవ సందర్భంగా సాయుధ దళాల ప్రధానులు వైమానిక దళ సిబ్బంది ప్రధాని, ఎయిర్ మార్షల్ ఎ. ఎమ్. ఇంజనీర్‌కు క్రింది సందేశాలు పంపారు.

సైనిక సిబ్బంది ప్రధాని, జనరల్ పి. పి. కాపల్ సందేశం.

వైమానికదళ 29వ వార్షికోత్సవ సందర్భంగా, సైనిక సిబ్బంది తరపున మీకూ, మీ సిబ్బందికి అభినందనలూ, శుభాకాంక్షలూ తెలియ జేస్తున్నాను.

గత సంవత్సరంలో, మా విధి నిర్వహణలో వైమానికదళం అందజేసిన ఘనమైన సహకారానికి మీకు నా ధన్యవాదాలు.

"వచ్చే సంవత్సరం శుభోదయంగా వుండాలని మా ఆకాంక్ష."

నౌకదళ సిబ్బంది ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ సందేశం

"వైమానికదళ దినోత్సవ సందర్భంలో, మీదళంలో పనిచేస్తున్న సర్వ సిబ్బందికీ మా హృదయపూర్వకమైన అభినందనలూ, శుభాకాంక్షలూ తెలియజేస్తున్నాను. మీరు సాధిస్తున్న అవిచ్ఛిన్నమైన సర్వతోముఖ ప్రగతి మాకు కూడా గర్వకారణమే. మీకు జయమగుగాక.

వైమానికదళ సిబ్బంది ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ సందేశం

"వైమానికదళ దినోత్సవ సందర్భంలో, మీదళంలో పనిచేస్తున్న సర్వ సిబ్బందికీ మా హృదయపూర్వకమైన అభినందనలూ, శుభాకాంక్షలూ తెలియజేస్తున్నాను. మీరు సాధిస్తున్న అవిచ్ఛిన్నమైన సర్వతోముఖ ప్రగతి మాకు కూడా గర్వకారణమే. మీకు జయమగుగాక.

గుంటూరు రోటరీక్లబ్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, ఏప్రిల్ 1

62-63 సంవత్సరానికి. రోటరీక్లబ్‌కు ఈ క్రింది వారితో కార్యవర్గ మేర్పడినది. అధ్యక్షులు: శ్రీ వి. ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు: డాక్టరు సి. రామచారు, కార్యదర్శి: శ్రీ టి. కోటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ బి. హనుమంతరావు. సార్జంట్ ఆట్ ఆర్మ్సు: శ్రీ వరదాచారి. డైరెక్టర్లు శ్రీయుతులు పి. సుబ్రహ్మణ్యం. కె. వి. రత్నం, ఆర్. వి. సుబ్బారావు, వి. సూర్యనారాయణరావు. (స్వ. వి.)

భారత సేనలో ఆంధ్రకు ప్రత్యేక దళం

ఏర్పాటు చేయాలని మీనన్‌కు సంజీవరెడ్డి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 1

భారత సేనలో ఒక ఆంధ్ర దళాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నేడు కేంద్ర రక్షణ మంత్రి మీనన్‌కు విజ్ఞప్తి చేశారు

ఇక్కడ జరిగిన డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ సంజీవరెడ్డి పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

దేశంలోని ఇతర అనేక రాష్ట్రాల పేరిట సేనలో దళాలు ఉన్నవి కాని, ఆంధ్రప్రదేశ్ కని ప్రత్యేకంగా ఒక దళం లేదని ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ ముఖ్యమంత్రి సూచనను గురించి ప్రస్తావిస్తూ ప్రతి రాష్ట్రానికి వేరు వేరుగాద శాఖలు, సైన్యంలో ఏర్పాటు చేయడం సముచితమైన ఆచారం కాదని అన్నారు. ఒకవేళ ఆంధ్ర దళాన్ని ఏర్పాటు చేయడం సంభవించినా అది నాగ ప్రాంతంలో పనిచేయవలసి ఉంటుందని ఆయన పరిహాసంగా అన్నారు.

నదీ జలాల వివాదంపై ముఖ్యమంత్రుల సభ

ఏర్పాటు చేయబోవడం లేదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 1

నదీ జలాల వివాదాన్ని చర్చించేందుకు ముఖ్య మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనలో సభతో శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ జి. రామారావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ అట్టు. సైన్సు, సాంకేతిక కళాశాలలోని హరిజన గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తులు అన్నీ మంజూరు అయ్యాయనితెలిపారు అయితేకొత్తగా పెట్టుకున్న దరఖాస్తులను మంజూరు చేయడం జరుగదని బడ్జెట్ అంచనాలలోని ఇబ్బందులే యిందుకు కారణమని ముఖ్యమంత్రి వివరించారు.

1961-62 బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలో కూడా అదనంగా 1000 విద్యార్థులు తరగతుల విద్యార్థుల దరఖాస్తులను, 2500 పెనుకబడిన తరగతుల విద్యార్థుల దరఖాస్తులనుమంజూరు చేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

కర్నూలులో పోలీసుల కస్టడీలో ఈ దిగ హనుమంతు అనే వ్యక్తి మరణించిన సంఘటనపై దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తిచేస్తూ శ్రీ టి. ఎస్. ఆర్ శర్మ పంపిన మెమోరాండం తనకు అందినదని ముఖ్యమంత్రి తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సంఘటనపై కర్నూలు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఇదివరకే దర్యాప్తు పారంభించారని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

1961-62 సంవత్సరానికి సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రతిపాదించిన అదనపు గ్రాంటులలో ప్రభుత్వం ఇదివరకే 2209 లక్షల రూపాయలను మంజూరు చేసిందని శ్రీ సి. కె. నారాయణరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

గ్రామోద్యోగుల సమస్యలపై ఉన్నత్తన్ సంఘ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని యింతవరకూ ఏ నిర్ణయం తీసుకోలేదని రెవిన్యూ శాఖామంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నిరాయుధీకరణసభ నిర్వహణపై రష్యా అమెరికాల ఏకీభావం

జనీవా ఏప్రిల్ 1

17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభ సంయుక్తాధ్యక్షులైన అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య సభనిర్వహణ విధానంపై ఏకీభావం కుదిరినది.

సర్వ సభ్య సమావేశంలో చర్చించవలసిన అంశాల ఎజండా విషయంలో అమెరికా ప్రతినిధి డీన్ రష్యాప్రతినిధి జోరిన్‌లకు అంగీకారం కుదిరినది.

అధ్యక్షు లిరువురు తిరిగి రేపూ చర్చలు జరుపుతారు.

లండన్, ఏప్రియల్ 1

మేక్సియరు మరణించిన తరవాత 15 యేండ్లకు అంటే 681 లో ప్రచురించబడ్డ మొదటిశ్వార్టు ప్రతి "షేమింగ్ ఫ్రూ నాటకానిది న్యూయార్క్‌లోని 'ది సెవెన్ గేబిల్స్ బుక్ షాప్' వారు పోవబీ (లండన్) లోని ఒక వేలంలో 1,900 పౌనులకు కొన్నారు. యీ ప్రతిలో యితర నాటకాలు కూడా పొందుపరచబడి ఉన్నాయి.

రోడ్డు నిబంధనలపై ఐదేళ్ళలోపు పిల్లలకు శిక్షణ

లండన్, ఏప్రియల్ 1

ఐదు సంవత్సరాలలోపు పిల్లలకోసం ఒక ప్రత్యేకమైన క్లబ్బును డెర్బీషైర్ టౌన్‌లో ప్రారంభించారు. పనివాళ్ళ సభ్యులకు రహస్తాలపై నిబంధనాన్ని గూర్చి పాఠాలు నేర్పుతున్నారు.

చలవ తిండ్ల జోళ్లు

వేసవి కాలానికి సరిపోయేటట్లు మా స్పెషలిస్టుచే పరీక్షించబడి ఆమోదించబడిన చలవ కండ్ల జోళ్లు తగ్గింపు ధరలపై దొరుకును. దస్తూర్ అండ్ సన్స్ ఆప్టికల్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్, 87-బి, సరోజినీదేవి రోడ్, తాజ్‌మహాల్ హోటల్ ప్రక్కన సికింద్రాబాదు. ఫోన్ 72186.

ఇండియా అమెరికాల మధ్య అఖాతం

—:(o):—

సన్నిహిత సాంస్కృతిక సంబంధాలే నివారణ మార్గమని పెర్ల్ బక్ అభిభాషణ

డార్జిలింగ్, ఏప్రిల్ 1

ఇండియా అమెరికా దేశాల మధ్య నేటికీ ఒక అఖాతం ఉన్నదనీ, ఉభయదేశాల ప్రజల మధ్య సన్నిహిత సాంస్కృతిక సంబంధాల వల్ల దానిని తొలగించవచ్చు నని ప్రఖ్యాత అమెరికన్ నవలా రచయిత్రి పెర్ల్‌బెక్ నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

రెండు దేశాల మధ్య పెక్కు విషయాలలో ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ, అమెరికాలో పెక్కు మంది భారత దేశ చరిత్రను రాజకీయాలను, దృక్పథాన్ని క్రమంగా అవగాహన చేసుకోక పోవటం, అలాగే అమెరికా అంతరంగిక విధానాలను ఇండియన్లు క్రమంగా అర్థం చేసుకోక పోవటం దానికి కారణమని ఆమె విశేషతుల గోష్ఠిలో మాట్లాడుతూ వివరించారు.

వర్తమాన భారతదేశ పరిస్థితులను అమెరికన్ ప్రజానీకానికి సుబోధకమయ్యేట్టుగా వివరించటం ద్వారా ఉభయదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు దృఢవంతం కాగలవని ఆమె అన్నారు.

గాంధీ విమోచన చర్యను ప్రస్తావిస్తూ 14 సంవత్సరాలపాటు ఇండియా అత్యంత సమానంతో ప్రవర్తించినదనీ, గోవా భారత ప్రాంతమేనని, ఎన్నడో ఇండియాలో విలీనం చేయవలసి ఉన్నదనీ ఆమె అన్నారు.

ఈ సమస్యను సరిగా అర్థం చేసుకోకపోవటమే అమెరికాలో పెరిగిన విమర్శలకు కారణమని ఆమె అన్నారు.

తాడేపల్లిగూడెం పొలాలపై పన్ను

—*—

మునిసిపాలిటీ నిర్ణయం

గూడెం, ఏప్రిల్ 1

తాడేపల్లిగూడెం మునిసిపల్ పరిధిలోవున్న వ్యవసాయ భూములకు సెక్షను 81 (4). ఎం. డి. ఎం. అక్టా 1920 ప్రకారంపన్ను 1-4-62 నుండి అమలులోనికి వస్తుందని క్రితం నెల 26వ తేదీని జరిగిన స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించబడింది. మెజారిటీ తీర్మానంలోనిది పై విధంగా భూమిపన్ను చేయడమైంది.

వైస్ చైర్మన్ శ్రీ తాడిపల్లి అప్పల స్వామి అధ్యక్షత వహించారు.

దుమ్ములో నిండివున్న రోడ్ల విషయంలో శ్రీ జి. ఆర్. వర్మ చేసిన విన్నపాన్ని అనుసరించి 8 నెంబరు వీధిలోని 13 వార్డురోడ్డు భాగు చేయించడానికి కౌన్సిలు కొంత సొమ్ము మంజూరు చేసింది.

రోడ్డులు బాగు చేయడం, నీళ్లు నిలవ చేయడానికి తగు చోటులు, మాతులు త్రవ్వడం, చలి వేంద్రాలు యీ పేసంగిలో ఏర్పాటు చేయడానికి కూడా తీర్మానించడమైంది.

ఉపగ్రహాల అభివృద్ధికి అమెరికన్ పార్లమెంట్ అభ్యర్థన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 1.

సమస్త మానవుల శ్రేయస్సుకు అత్యధికంగా తోడ్పడగల వాతావరణ ఉపగ్రహాలను అభివృద్ధి చేయవలసిందిగా అమెరికా ఆ ప్రభుత్వాన్ని సెనేట్ సభ కోరింది.

సమస్త దేశాలు ముఖ్యంగా బాగా అభివృద్ధి చెందిన దేశాల సంఘీభావం, ఆర్థికాభివృద్ధికి వాతావరణ ఉపగ్రహం పంపిన ఫోటోలు ప్రధాన పాత్ర వహిస్తుందని సెనేట్ చివేదికలో తెలియజేశారు. విస్తృత వాతావరణ సూచనలు చేసే వాతావరణ పరిశీలన కేంద్రాలను పెద్దెత్తున పెంచకపోతే అభివృద్ధి చెందిన దేశాలు నిర్వాహించలేదని కూడా అందు పొందుపరిచారు.

ఏరోనాటికల్ అండ్ స్పేస్ సైన్సెస్ విషయాలు చూసే సంయుక్త సంఘాధ్యక్షుడు సెనేటర్ రాబర్ట్ కెల్ "వాతావరణ శాస్త్ర ఉపగ్రహాలు" అనే ఆ నివేదికను గురువారంనాడు పెల్లడి చేశారు.

సైరోస్ ఉపగ్రహాల మూలంగా మరింత కచ్చితమైన వాతావరణ సూచనలు సకాలమైన సమయంలో ప్రకటించడం వలన బ్రహ్మాండమైన ఆర్థిక లాభాలు కలిగినవని సెనేటర్ కెల్ అన్నారు.

వాతావరణ ఉపగ్రహాలు. సూతన పరిశోధనల ఫలితంగా శీతోష్ణ పరిస్థితులను అదుపులోనికి తీసుకొనగల విజ్ఞానం మానవులు సంపాదించ గలుగుతారని, అంత బ్రహ్మాండమైన శాస్త్రీయ విజ్ఞానం మానవ ప్రగతి మీద ఎంతో ప్రభావం కలిగి ఉంటుందని ఆయన తెల్పారు.

కలకత్తా, మార్చి 31

మాల్దా జిల్లా రాజోల్ బ్లాకు స్టేషన్ క్రింది ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య మార్చి 22వ తేదీనాడు జరిగిన ఘర్షణలో 9 మంది మరణించారు 11 మంది గాయపడ్డారని రాష్ట్రీయ అసెంబ్లీలో హోం మంత్రి శ్రీ టి. పి. ముఖర్జీ తెలిపారు.

గుంటూరులో బాపూజీ హైస్కూలు వార్షికోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 1

బాపూజీ కమిటీ హైస్కూలు ద్వితీయ వార్షికోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బ్రహ్మాండంగా జరిగింది. నగరంలోని పలువురు పెద్దలు సభనలంకరించారు.

కమిటి కార్యదర్శి, శ్రీ కొత్త వెంకటేశ్వర్లు కార్యదర్శి, నివేదికను సమర్పిస్తూ 26-6-61 న ఈ హైస్కూలు, పూజ్య బాపూజీ పేరుతో మాధ్యమిక పాఠశాలగా పదిమంది ఉపాధ్యాయులతో 248 మంది పిల్లలతో స్థాపింపబడిందని తెలియజేశారు. 1961-62 లో ఇచ్చట నాల్గవ ఫారంగూడ నెలకొల్పబడింది, ప్రస్తుతం 467 మంది బాలబాలికలు చదువుతున్నారు. ఉపాధ్యాయుల సంఖ్య 14 వచ్చే సంవత్సరం ఐదవ ఫారం పెట్టడానికి కృషి జరుగుచున్నది.

జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్ కుమార్ మాట్లాడుచూ, అచిర కాలంలోనే ఈ విద్యాసంస్థ ఇంత అభివృద్ధి అయినందులకు తమ సంతోషాన్ని తెలిబుచ్చారు. అనేక సెకండరీ స్కూళ్లు నగరంలో ఉన్న దాదాపు అన్నీ పిపి పద్ధతిలోనే నడుస్తున్నవనీ, ఈ పద్ధతి పోవాలనే, అందుకు గాను ఇంకను అధికంగా విద్యాసంస్థలు నెలకొల్పబడాలనీ కలెక్టరు అన్నారు. ఈ బాపూజీ కమిటి హైస్కూలు, అన్ని హంగులుగల హైస్కూలుగా త్వరలోనే రూపొందాలనీ, అందుకుగాను నగరంలోని పెద్దలందరు విరివిగా విరాళాలిచ్చి తోడ్పడాలనీ అన్నారు.

ప్రాంతీయ డెప్యూటీ విద్యాశాఖాధికారి శ్రీ గోపాలకృష్ణ మాట్లాడుతూ పూజ్య బాపూజీ పేరుతో నెలకొల్పబడిన ఈ విద్యా సంస్థలో జదివిన పిల్లలు మహాత్మాగాంధీ వలె మహాపాయకులుగా వటానికి కృషిచేయాలన్నారు. ఉత్తమ పౌరులు కావటానికి శ్రద్ధవహించాలన్నారు. యన్. సి. సి., ఎన్. సి. సి. కంటె కార్యక్రమాలలో గూడ పాల్గొని దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని, ఈ సంస్థ పేరు ప్రతిష్టలు నిలబెట్టునట్లు, ఈ విద్యార్థినీ విద్యార్థులు వ్యవహరించాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుచూ, బాపూజీ కమిటీ హైస్కూలు సాధిస్తున్న పురోగమనాన్ని ప్రశంసించారు, నగరంలోని పెద్దలందరు విరివిగా విరాళాలిచ్చి సంస్థకు అన్ని హంగులు ఏర్పడునట్లు చూడాలని అన్నారు.

శ్రీ టి. జాలయ్య మాట్లాడుచూ, ఇట్టి సంస్థలు గుంటూరు మహానగరంలో ఉన్నయినా అవసరమన్న ఫ్యాక్ట్ 85 వార్డులో ఉన్న ఈ స్కూలుకు మంచి భవిష్యత్తు గలదని అన్నారు.

గుంటూరు మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసరు అయిన శ్రీ వి. సూర్యనారాయణ రావు పిల్లలను ఉత్తమ పౌరులనుగా తయారు చేయటంలో తమ కార్యతమ గుర్తించాలని అన్నారు.

అమెరికా సమాచార శాఖవారు, ఐసెన్‌హోవర్ భారతదేశ పర్యటనకు సందర్శించిన చలన చిత్రాన్ని ప్రదరించారు.

వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిగినవి. శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి)

పంచాంగం

సోమవారం

2-4-1962

శ్రీప్లవ సంవత్సర చైత్రబహుళ ద్వాదశి ఉదయం 11-58 వరకు. శతభిషం రాత్రి 11-40 వరకు, వర్జ్యం ఉదయం 8-28 నుదలు 9-52 వరకు ఉపరివర్యం తెల్లవారుజామున 5-21 మొదలు త్రయోదశి తిథి

వ్యాపారస్తులకు - ఎండబంగారాలు పుంది. ప్రత్తిమూలు తేజి, నూనెదినుసులు పెరగడ. పసుపు, బెల్లం తేజి. ధాన్యాలు అపరాలు మామూలుగా ఉండును.

రైతులకు - చెట్లు నాటుటకు. పశువులు కొనుటకు. ధాన్యములు నిలువ చేయుటకు అనుకూలము.

సంచిత్తెడలు :- ప్రయాణాలకు, అప్పు తెచ్చుటకు. నూతన ప్రారంభములకు పెళ్ళు బాబాదేవీలకు, కుటుంబవిషయాలకు. పృత్తి వ్యాపారాలకు ఉదయం మంచిదికాదు మధ్యాహ్నం ప్రయాణాలకు. గృహములు మారుటకు, నూతన పరిచయాలకు, శుభకార్యాలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు .- 8-2-9

ఖమ్మంజిల్లా నాటకపోటీలు

భద్రాచలం, ఏప్రిల్ 1

ఖమ్మంజిల్లా ఏకాంకనాటిక, ఏకపాత్రాభినయ పోటీలు, పోటీల కమిటీ అధ్యక్షులు శ్రీ యం. రాఘవేంద్రరావు గారి అధ్యక్షతన యిచ్చటకు 30 మైళ్ళ దూరంలో యున్న చెర్ల గ్రామంలో జరిగినవి.

యీ పోటీలు రంగురంగులతో కన్నుల పండుగవలె ఏర్పరచిన బహిరంగరంగ స్థలంలోజరుపబడినవి. పరిసర గ్రామాలనుండి వచ్చిన వేలాది ప్రజలు కోయలతోసహా యీ పోటీలను తిలకించి ఆనందపరవశులైరి.

యీ పోటీలకు ప్రత్యేక ఆహ్వానము మీద వచ్చిన, సామర్లకోట చెక్కర పరిశ్రమ సూపరింటెండెంటు శ్రీ నాగభూషణంగారు, ప్రారంభోత్సవం చేశారు.

సుమారు 9 ఏకాంకనాటకం, 16 ఏకపాత్రాభినయం పార్టీలు పోటీ చేశాయి. ఏకాంకనాటికలో చెర్ల శ్రీ మురళీమనోహర నాట్యమండలివారు ప్రదర్శించిన "ఎంకన్న కాపురం" అనే నాటికకు ప్రథమ బహుమతి, భద్రాచలం శ్రీరామా నాట్యమండలి వారి "ఉద్ధారకులు" నాటికకు ద్వితీయ బహుమతి యీయబడినవి.

ఏకపాత్రాభినయ పోటీలలో "వేమన" పాత్ర నటించిన శ్రీ యస్. వెంకయ్యగారికి ప్రథమ బహుమతి యీయబడెను.

పోటీలలో పాల్గొనినవారిలో ఉత్తమ నటులుగా పోచవరం కానీ ఫారం మేనేజరు శ్రీ పి. అప్పారావు వి. యస్. సి. గార్ని ఎన్నుకొని, రజత పాత్రము బహూకరించిరి. ప్రత్యేక బహుమతులుకూడా యీయబడెను.

చర్ల వాళ్ళు వేసిన "వెంకన్న కాపురా"నికి ప్రథమ బహుమతి యిచ్చి, అన్నిటికంటె ఉత్తమముగా యున్న భద్రాచలంవారు ప్రదర్శించిన "ఉద్ధారకులు" నాటికను ప్రోత్సహించుటకు, పేషకులు నిరసనగా అనేకంగా విమర్శించిరి. యిలాటి అన్యాయాన్ని యిక ఎన్నడు జరుగకుండా చూడాలని కోరారు. (స్వ. వి.)

పిల్లలమర్రివద్ద జరిగిన రేడియో గ్రామీణ గోష్ఠిలో రైతులు పాల్గొన్నప్పటి దృశ్యం

వేంకటేశ్వర యూనివర్సిటీలో ఐసోటోప్ లేబరేటరీ

—:(o):—

తృతీయ ప్రణాళికలో నెలకొల్పే సూచన : సర్వతోముఖాభివృద్ధికై పెక్కు పథకాలతో బడ్జెట్

తిరుపతి ఏప్రిల్ 1

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనెటు వార్షిక సమావేశం వైస్ ఛాన్సలరు శ్రీ ఎస్. గోవింద రాజులు నాయుడు అధ్యక్షతను యిటీవల జరిగింది.

శ్రీ సి. అన్నారావు 1961-62 సంవత్సరపు సవరించిన అంచనాలు 1962-63 సంవత్సర బడ్జెట్టు అంచనాలు సమావేశానికి నివేదించారు.

సాధారణ వద్దులక్రింద లభ్యమయ్యే రాబడి రు. 27,40,761 లు ఖర్చుల క్రింద రు 88,22,042 లు, అభివృద్ధి గ్రాంట్సు రు 48, 89, 284 లు, మూలధనం క్రింద రు 54,56,660 లు

గతసంవత్సరపు ప్రారంభ నిల్వ రు. 11,18,985లుకు గమనిస్తే 1962-63 సంవత్సరానికి నిరకలోటుగా తెల్తోంది. సాధారణ వద్దులోని ఆదనపు నిల్వల లోంచి పరీక్షల మొత్తాలనుండి అభివృద్ధి మొత్తాలనుండి కేటాయించబడే వాటి వలన యీ లోటు భర్తీ చేయడానికి ఆలోచనలో వుంది.

1961-62 సంవత్సరానికి పాటు సరి బ్లాక్ గ్రాంటు రు 16,50,000 లకు హెచ్చినప్పటి నుండి తగు సిబ్బందిని ఏర్పాటు చేయక పోవడం వలన రెండు లక్షల రూపాయలు మిగులవచ్చు కాని 1962-63 సంవత్సర పరిస్థితి మాత్రం కష్టంగా వుంటుందనుకోవడం వలన రు 5,81,278లు లోటు రావచ్చు.

ప్రస్తుత పరిస్థితులను ఆదాయ వ్యయాలను గమనించి ప్రభుత్వంవారు, ప్రతిసంవత్సరం పాలుసరి గ్రాంటును హెచ్చించి, లోటు భర్తీ చేయడానికి అయిదు లక్షల ఎనిమిదిలక్షలకు మధ్య ధనసహాయం చేయవలెను.

ప్రస్తుతం పరీక్షల మొత్తాల్లో కొంత మిగులు కనబడుతున్నా, రాబోయే సంవత్సరాలలో ఇంజనీరింగు, వైద్యం, వ్యవసాయశాఖల పరీక్షలకు పెట్టవలసిన ఖర్చుకు యీ మిగులు రాబడి కూడా సరిపోదు.

ప్రథమ ప్రణాళికలోని అన్ని పథకాలు, రెండవ ప్రణాళికలోని కొన్ని పథకాలు ప్రారంభించినవి. యీ సంవత్సరం, రాబోయే సంవత్సరాలలో పూర్తి చేయబడుతాయి. వాటినిలమలు పరిశీలించుకు తగిన అవకాశం యీ బడ్జెటులో ఏర్పాటు చేయడమైంది. అందుచేత 1962-63 వ సంవత్సరంలో విశ్వవిద్యాలయంవారు రు.11,18,985ల లోటును ఎదుర్కోవలసి వుంటుంది.

విశ్వవిద్యాలయం రెండవ ప్రణాళికలో ప్రారంభించిన పథకాలకై కేంద్ర ప్రభుత్వం ముప్పయి అయిదు లక్షల రూపాయలు యిస్తుగా. అది 1960-61 తో పూర్తి అయిపోయింది.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషను వారు కేటాయింపు ప్రకారం యీ రాష్ట్రానికి వచ్చిన రు 27,85,148లకు భవన నిర్మాణానికి, నీటి సప్లయిరు రు. 7,09,000లు చేర్చగా, మొత్తం రు. 34,94 148ల వరకు అయింది

మూడవ ప్రణాళికలోని పథకాలు అమలులో పెట్టడానికిగాను ఒకేసారిగా రు. 45,66 500లు, రూలు సరిగా రు 14,37,100లు. యివ్వవలసిందిగా విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ వారికి తెలపవస్తుంది. ఈ విషయాన్ని గ్రాంట్సుకమిటీ ఆలోచిస్తున్నారు.

ఈ విశ్వవిద్యాలయానంతరంలో ప్రపంచంలో నాని, మూలధనంగాని పనిచేస్తున్న గ్రాంటు యిది పొందియుండలేదు కాని- గ్రాంట్సు కమిషను, రాష్ట్ర ప్రభుత్వములచే అంగీకరించబడిన పథకాలను ఆచరించేందుకు రు. 20,68 000 లు విశ్వవిద్యాలయంవారు అడిగారు.

1961-62 సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం మిగులు రు 2 89, 982లు అనులలో లోటు రు 6 21 983 లు ఈ సంవత్సరంలో కొంత ఖర్చు తగ్గుదలకు కారణం. చేయవలసిన వాటికి తగు వినియోగం కాకపోవడమే

1962-63 సంవత్సరానికి అంచనా ప్రకారం లోటు రు. 5 91,578 లు విశ్వవిద్యాలయం 1954 లో ప్రారంభించినప్పుడు అయిదవసంవత్సరం నుండి సాలుదారి ఖర్చు రు 21,37,085 లు పుంటుందని అంచనా చేయబడింది కాని ప్రతి సంవత్సరానికి యీ ఖర్చు పెరుగుతోంది.

మూడవ ప్రణాళిక పథకాలు అనే రణలో పెట్టడానికి గాను ఆయా శాఖలకు పెద్ద మొత్తాలు యివ్వడం వలన 1961-62 సంవత్సరాలు ఖర్చు మరి పరిగింది. ఆ మొత్తం సుమారు కూడు లక్షలుంటుంది

మూడవ ప్రణాళిక పథకాలు

విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం సైన్సు, ఆర్ట్సులకు 15 శాఖలు వున్నాయి మామూలుగా చేస్తున్న అధిక సిబ్బంది యితర సదుపాయాలకుతోడు, మూడవ ప్రణాళికా పథక ఆచరణలకు అధిక మొత్తాలు కావలసి ఉన్నాయి.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషను వారిచే నిర్ణయింపబడిన కమిటీవారు యీ విశ్వవిద్యాలయాన్ని చూచారు. వారి నిర్ణయం యింకా రాలేదు. ఆయనా 1962-63. అంచనా బడ్జెటు తయారు చేయడమైంది.

కొత్తశాఖలు

మూడవ ప్రణాళికలో సాధించవలసిన కొత్త శాఖలు. పథకాల క్రింద రు. 21,00,000లు ఖర్చు అంచనా వేయబడింది. అందు ఐసోటోపు పరిశోధన ప్రయోగశాల, మ్యూజియం, హోం సైన్సు, సంగీత పోస్టు గ్రాడ్యుయేట్సు డిపార్టుమెంటు, విద్యార్థి కేంద్రం, వసతి నృపాలు మున్నగునవి వుంటాయి. మూడవ ప్రణాళికా పథకాలకు సుమారు ఆరవైలక్షల రూపాయలఖర్చు అంచనా వేయబడింది. అందు నలభై లక్షలు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషనువారు, పదిహేను లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, అయిదులక్షలు విశ్వవిద్యాలయంవారలు భరిస్తారని ఆశిస్తున్నాం. ఈ విషయాలన్నీ క్రిందటి సంవత్సరం గ్రాంట్సుకమిషనువారు చేసిన సూచనలు బట్టి తలంచబడుతోంది.

స్త్రీలకు హాస్టల్, వసతిగృహాలు, వైస్ ఛాన్సలర్ కు బస, అతిథి గృహం, వైద్యక విషయాలలో తర్ఫీదు పొందే కేంద్రం, ఆస్పత్రిభవనం, మున్నగునవి ఏర్పాటు జరగడానికి అవకాశాలు యిందు గలవు.

ఒక సంక్షేప ఉద్యోగస్థుని, సాంస్కృతిక వుద్యోగస్థునికూడా నియమించడానికి అవకాశం గలదు. (స్వ.వి.)

నదీజలాల సమస్యపై రాష్ట్ర నాయకుల ఐక్యత అవసరం

—:(o):—

జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య సూచన

ఏలూరు, ఏప్రిల్ 1

నదీజలాల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం తన నిర్దుష్టమైన అభిప్రాయమును ప్రకటించాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జి. కోటయ్య ఈ క్రింది ప్రకటన చేశారు.

"ఆంధ్ర వాయకులలోని ఆనైక్యత వల్ల ఆంధ్రదేశంలోని ప్రవహించే నదీ జలాలలో తమకు కూడా వాటా ఉన్నదనే అరవల వాదనకు ఆధారం ఏర్పడిందనుట అతిశయోక్తికాదు. ఆంధ్ర నాయకులు ఆంధ్రప్రభుత్వ అధికారులు ఈ విషయమై నిర్మొహమాటముగా జవాబు చెప్పలేకపోతున్నారు.

ఇతర రాష్ట్రాలలో పుట్టిన కృష్ణా, గోదావరి నదులు ఆయా రాష్ట్రాలలో కొంతదూరం ప్రవహించి దారిలో అనేక ఉపనదులు వచ్చి చేరినందున మహా ప్రవాహములై తెలుగు నేలపై ప్రవహించి సాగర సంగమ మవుతూ వున్నవి. కృష్ణా, గోదావరి నదులలో నీరు ఎక్కువగా వున్నదనే వాదనతప్ప ఈ నీరు ఎక్కడనుండి వస్తోంది అనే ప్రశ్న ఎవరూ పట్టించుకోవడం లేదు. కృష్ణా, గోదావరులలో వచ్చి కలిసిన వుపనదులు ఇతర రాష్ట్రాలలో నుండి వస్తూవున్నవనే మాట మనం మరచిపోరాదు. ఆయా వుపనదులకు ఆయా రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టినచో ఈనాడు కృష్ణా గోదావరులలో వున్నంత నీరు అప్పుడు వుండదు. ఇంకోక విషయమేమనగా కృష్ణానదితో బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు గోదావరి నదితో బొంబాయి మధ్యప్రదేశ్ పరిస్థితి రాష్ట్రాలకు కూడా సంబంధాలున్నవి. నదులతో సంబంధమున్న రాష్ట్రాల అవసరాలు గమనించకుండా ఆంధ్రరాష్ట్రం యొక్క అవసరాలు గమనించకుండా ఈ రెండు నదులతో ఏమీ సంబంధము లేని మద్రాసుకు కృష్ణా, గోదావరి జలాలు మళ్ళించుట ఆంధ్రజాతికి చాలా అన్యాయము చేసినట్లగును

ఆంధ్రదేశంలో కొన్ని జిల్లాలకు ఈనాటి వరకు సరియైన నీటి వసరులు లేవు సూర్యు, పశ్చిమ గోదావరులు, కృష్ణా గుంటూరు జిల్లాలలో ఇప్పుడు సరిగా నీరు అందక పంట కాల్వలపద్దన ఈనాటివరకు దెబ్బలాటలు జరుగుచున్నవార్తలు అప్పుడప్పుడు పత్రికలలో చూస్తూ వుంటాము

ఆంధ్రదేశంలో సాగులోకి తేవలసిన భూమి ఇంకా రెండుకోట్ల ఎకరాలకు పైబడి వుంది ఇదిగాక అధికారోత్పత్తి కార్యక్రమం క్రింద పట్టడవులను బాగుర్లను సాగులోకి తేవలసి వుంది ఈనాటి వరకు రాయలసీమ రైతుసోదరులకు సరియైన నీటివసతులు లేక వర్షాధారంగానే వానదవుపై ఆధారపడి ఆకాశంవైపు చూస్తూ వుంటారు. ఇదీ ఈనాటి ఆంధ్రదేశ పరిస్థితి. నీరు కావలసిన తెలుగు రైతులకు నీరు అందివ్వకుండా రాష్ట్ర అవసరాలను చంపుకొని తెలుగునేలపై ప్రవహించే కృష్ణా, గోదావరి జలాలను ఏ సంబంధమూ లేని అరవ దేశానికి మళ్ళించుట అనుచితమైన విషయం.

నదీజలాల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం నిశితంగా ఏకాభిప్రాయంతో వుండాలని ఆంధ్రప్రభుత్వం ఈ విషయంలో తన నిర్దుష్టమైనఅభిప్రాయం ప్రజలకు తెలియజేయాలని కోరుచున్నాను"

ఉప్పునీటిని మంచినీటిగా మార్చుపద్ధతిలో అమెరికాకృషి

వాషింగ్‌టన్, ఏప్రిల్ 1

తక్కువ ఖర్చుతో ఉప్పునీటిని మంచి నీరుగా మార్చే విధానం "ప్రపంచంలో అతిముఖ్యమైన పథకాలలో ఒకటి" అని అమెరికాదేశీయాంగమంత్రి స్టీవర్ట్ ఎల్. యూడల్ చెప్పారు.

ఉప్పునీటి పరిశోధన పథకంలో సహకరించి పనిచేయడానికి దేశీయాంగ శాఖ, పరమాణుశక్తి కమిషన్ ఇటీవల ఒక ఒప్పందం చేసుకొన్నవని ఆయన చెప్పారు, "ఇటువంటి ఒప్పందం జరగటం ఇదే ప్రథమం".

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే పరిశోధనా పథకంలో అమెరికాకు తెలిసిన సంగతులను ఇతర దేశాలకు గుర్తుకు తెలుపటానికి సిద్ధంగా ఉన్నామని యూడల్ వెల్లడించారు ప్రపంచంలో కీలకసమస్యా పరిష్కారానికి ఉప్పునీటిని మంచినీరుగా మార్చటం ఒక్కటే "చిట్కా" కానప్పటికీఈవిద్ధతి "నీటిగౌరవపల్ల సంభవించే చాలులమ వ్యాధులను చాలావరకు నివారించగలదు ప్రపంచంలో శాంతిస్థాపనకు ఇది దోహదకారి కాగలదు" అని పత్రికావిలేకరులతో యూడల్.

ఉప్పునీటిని విరచటంలో సాధించబడిన శాస్త్ర విజయాలపై బుధవారంనాడు జరిగిన ఒకసమావేశంలో మాట్లాడుతూ యూడల్ ఇట్లా అన్నారు, "ఎక్కువరాజ్య సమితిలో సంబంధం గల నూరు వెనుకపడిన దేశాలూ ప్రదేశాలలో కనీసం 60వీటి ఎర్రటి ఎడారులుగా వున్నదీ ఆప్రాంతాలలో సాంప్రదాయేతర పద్ధతులు అవలంబించితే తప్ప- అంటే ముందుగానీటిని ఉప్పునీటిని శుద్ధిచేసుకోవటం-ఈ సమస్యను పరిష్కరించటం సాధ్యం కాదు"

గత సంవత్సరం అమెరికాలో ఉప్పునీటిని విరిచే మూడు ప్రయోగాలు యంత్రాలను, మూడు వేరువేరు పద్ధతులలో నెలకొల్పి "సఫలీకరణ" విషయాలు సాధించబడినవి అన్నారాయన.

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే విధానం ఆయా రాష్ట్రాలకు ఇచ్చిన మిత్తాలు యివ్వడం వలన 1963-64 సంవత్సరాలు ఖర్చు మరి పరిగిందనీ, అయితే ఆ ఖర్చు తగ్గుదలకు కారణం. చేయవలసిన వాటికి తగు వినియోగం కాకపోవడమే

1962-63 సంవత్సరానికి అంచనా ప్రకారం లోటు రు. 5 91,578 లు విశ్వవిద్యాలయం 1954 లో ప్రారంభించినప్పుడు అయిదవసంవత్సరం నుండి సాలుదారి ఖర్చు రు 21,37,085 లు పుంటుందని అంచనా చేయబడింది కాని ప్రతి సంవత్సరానికి యీ ఖర్చు పెరుగుతోంది.

మూడవ ప్రణాళిక పథకాలు అనే రణలో పెట్టడానికి గాను ఆయా శాఖలకు పెద్ద మొత్తాలు యివ్వడం వలన 1963-64 సంవత్సరాలు ఖర్చు మరి పరిగింది. ఆ మొత్తం సుమారు కూడు లక్షలుంటుంది

మూడవ ప్రణాళిక పథకాలు

విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం సైన్సు, ఆర్ట్సులకు 15 శాఖలు వున్నాయి మామూలుగా చేస్తున్న అధిక సిబ్బంది యితర సదుపాయాలకుతోడు, మూడవ ప్రణాళికా పథక ఆచరణలకు అధిక మొత్తాలు కావలసి ఉన్నాయి.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషను వారిచే నిర్ణయింపబడిన కమిటీవారు యీ విశ్వవిద్యాలయాన్ని చూచారు. వారి నిర్ణయం యింకా రాలేదు. ఆయనా 1962-63. అంచనా బడ్జెటు తయారు చేయడమైంది.

కొత్తశాఖలు

మూడవ ప్రణాళికలో సాధించవలసిన కొత్త శాఖలు. పథకాల క్రింద రు. 21,00,000లు ఖర్చు అంచనా వేయబడింది. అందు ఐసోటోపు పరిశోధన ప్రయోగశాల, మ్యూజియం, హోం సైన్సు, సంగీత పోస్టు గ్రాడ్యుయేట్సు డిపార్టుమెంటు, విద్యార్థి కేంద్రం, వసతి నృపాలు మున్నగునవి వుంటాయి. మూడవ ప్రణాళికా పథకాలకు సుమారు ఆరవైలక్షల రూపాయలఖర్చు అంచనా వేయబడింది. అందు నలభై లక్షలు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషనువారు, పదిహేను లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, అయిదులక్షలు విశ్వవిద్యాలయంవారలు భరిస్తారని ఆశిస్తున్నాం. ఈ విషయాలన్నీ క్రిందటి సంవత్సరం గ్రాంట్సుకమిషనువారు చేసిన సూచనలు బట్టి తలంచబడుతోంది.

స్త్రీలకు హాస్టల్, వసతిగృహాలు, వైస్ ఛాన్సలర్ కు బస, అతిథి గృహం, వైద్యక విషయాలలో తర్ఫీదు పొందే కేంద్రం, ఆస్పత్రిభవనం, మున్నగునవి ఏర్పాటు జరగడానికి అవకాశాలు యిందు గలవు.

ఒక సంక్షేప ఉద్యోగస్థుని, సాంస్కృతిక వుద్యోగస్థునికూడా నియమించడానికి అవకాశం గలదు. (స్వ.వి.)

జాతీయ సమైక్యతే సాహితీ వేత్తల తక్షణ కర్తవ్యం

—:(o):—

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

విశాలమైన భావాలు గలిగి వివేకవంతత్వంతోకూడిన ఆలోచనలతో దేశసమైక్యతను పెంపొందింపజేసే రచనలు సాగించవలసినదని భారతీయ రచయితలను వుద్బోధిస్తూ ఉపరాష్ట్రపతి డా॥ఎస్. రాధాకృష్ణన్ అన్నారు.

దేశసమైక్యాభివృద్ధానంలో రచయిత పాత్రాభివృద్ధతలను గూర్చి సాహిత్య అకాడమీవారు విజ్ఞాన భవనంలో ఒకరోజు గోష్ఠిసమ్మేళనం గావింపబడింది.

గోష్ఠి ప్రారంభోత్సవం చేయవలసిన అకాడమీఅధ్యక్షులు శ్రీ నెహర్వి అనారోగ్యకారణంగా ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం చేయబడింది.

వివిధ భాషలకు చెందిన ప్రముఖ రచయితలు, 1961 సంవత్సరపు సాహిత్య అకాడమీ బహూకృతులు యీగోష్ఠిలో పాల్గొన్నారు.

కులమత భేదాలు, వైషమ్యాలు అనే విశాలమండి మన దేశం యింకా విముక్తి చెందలేదు. మన కష్టాలు మనమే తెచ్చుకుంటున్నాం. మనలోనే వున్నాయి అదుష్టకర్తలు. ప్రకృతి సిద్ధమైన మార్పు ఏదో మనలో కాక పోతే అనైక్యత మనలనుండి పారద్రోలడం జరగదు అని శ్రీ రాధాకృష్ణన్ చెప్పారు.

ఇంకా-ప్రజల ప్రకృతి సిద్ధమైన విషయాల్ని దృష్టియందుంచుకుని, నవీన పద్ధతులో రచనలు సాగించి ప్రజానీకాన్ని ప్రస్తుత పరిస్థితిపై దృష్టి మళ్ళించేట్టు చూడాలని, రచనలలో సత్యమునకు, మంచికి సంబంధించిన విశాలమైన భావాలు వున్నట్టయితే ప్రజలలో ఐక్యభావనము కలిగి, విజ్ఞాన వంతులవుతారని మతాన్ని గూర్చిన భావాలు గతంలో అనేక విధాలుగా వున్నవేడు ఆవేవి పనికి రావని యీ రోజుల్లో ప్రపంచకం అంతా ఒకేజాతి అని అన్నిజాతుల మతాల పెద్దలు నొక్కి వక్కానిస్తున్నారని మనమంతా ఒకేమానవజాతిగా అర్థంచేసుకోవడమే అసలు సిద్ధాంతాన్ని గుర్తించుకోవాలని కూడా డాక్టర్ కృష్ణన్ అన్నారు.

నైతిక ప్రమాణాల వలన పాటి నేటి మానవుల జీవితాలు తెలుసుకోడానికి వుపకరిస్తాయని మూల సూత్రం అందరం గ్రహించవలసింద

పదే పదే విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆటంకం

—:(o):—

ఇటుపై ఉండబోదని ఇంజనీర్లు హామీ ఇచ్చినట్టు ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 1

నేడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి పత్రికాగోష్ఠిలో నగరంలో పదే పదే విద్యుద్దీపాలు ఆరిపోతున్న సమస్య కొంత ప్రాధాన్యత వహించింది.

ఈ సమస్యను గురించి అసెంబ్లీలో ప్రస్తావన వచ్చిన విదవ. తాను విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగులతో చర్చించానని ఇందుకు కారణం ఇంజనీరింగు సంబంధమైన లోపమని వారు చెప్పారని, ఇటుపైన విద్యుచ్ఛక్తిసరఫరాలో లోటుపాట్లు జరగకుండా వారు హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి అన్నారు

ముఠాతత్వాలతో మంత్రివర్గ నిర్మాణం శోచనీయం

మొగల్‌పురా మండల్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 1

"ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణం ముఠా తత్వాలు, వ్యక్తిగతాభిమానాలతో కూడి జరగడం అత్యంత విచారకరమైన విషయం. ఆంధ్రప్రదేశ్ వాయకులై వుండి, అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులైనవారే ఆటువంటి విధానానికి పాల్పడడం మరి ఆశ్చర్య కరమైన విషయం. నిజాయితీ, నియమాలను పాటించి, ఆచరించి ఆదర్శ ప్రాయంగా వుండవలసిన వ్యక్తి వారు ప్రముఖ కాంగ్రెసు వాదుల సూత్రాలను వీరు కార్యాచరణలో పెట్టి, దురదృష్టవశాత్తు కలిగిన అపనమ్మక, అనుమానాస్పదాలకు వీరు స్వస్తిచెబుతారని ఆశ కలుగుతోంది.

"నాయకత్వము, ప్రభుత్వము వారి పదవుల గూర్చే ఆలోచించి నంతకాలం, ప్రజానీకానికి కావలసిన సక్రమ, సవ్య కార్యక్రమాలు ఆచరింపబడవనే భయంకూడా కలుగుతోంది. కనుక అధికారంలో వున్న పెద్దలు తారతమ్యాలను అధిగమించి నడచుకుంటారని ఆశించ బడవచ్చు."

హైదరాబాద్ మెదక్ జిల్లాలలో పైరులకు నష్టం

రైతులకు సహాయం అందజేయాలని కలెక్టర్లను ఆదేశించినట్టు అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి సమాధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 1

హైదరాబాద్, మెదక్ జిల్లాలలో పంటలకు నష్టం వాటిల్లిన కారణంగా రైతులకు ఆయా జిల్లాల కలెక్టరులు రెమిషన్ కాక ఇతర రూపాలలో సహాయం లభించేటట్టు ఉత్తర్వులు జారీ కావాలని అసెంబ్లీలో నిన్న రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలియ చేశారు

శ్రీ విఠల్ రెడ్డి (సిపిఐ) తెచ్చిన కాలింగ్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ, పంట నష్టంపై నివేదిక పంపించి మెదక్ జిల్లా కలెక్టరును ప్రభుత్వం ఆదేశించినదని, అయితే మెదక్, నర్సాపూర్, కాలూకాలలో నష్టంపై ఆయన వివరాలు అందజేదనీ శ్రీ రామచంద్రారెడ్డి కేలియ చేశారు. అందోల్ కాలూకాలో మాత్రం 5,300 ఎకరాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్టు సమాచారం అందినదన్నారు. మొత్తం 11 వందల ఎకరాలలో పైరు పూర్తిగా నశనమయినదానీ, రు. 41,0 వేల నష్టం సంభవించినట్టు అంచనా వేయడం జరిగిన దన్నారు,

అయు పరిశ్రమల శాఖా మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్యతో పాటు తాను హైదరాబాదు జిల్లాలో పర్యటన జరిపామనీ, రైతులకు తగు సహాయం అందజేయ వలసినదని ఆ రెండు జిల్లాల కలెక్టర్లకు ఆదేశమిచ్చామనీ అన్నారు.

టెలివిజన్‌లో అమెరికన్ యువతి భరతనాట్య ప్రదర్శన

న్యూయార్క్, ఏప్రిల్ 1

ఇండియాలో మూడు సంవత్సరాలు నాట్యం నేర్చుకొన్న ఒక అమెరికన్ యువతి టెలివిజన్‌లో "ఆసియా ఆమోదు సంస్కృతులమీద" నాలుగు నృత్య ప్రదర్శనాలిస్తుంది.

ఆమె అసలుపేరు మిస్ ఇసెబ్ మెట్టెల్, కాని, నాట్యకత్తెగా ఇందిరానీలా అని పేరు పెట్టుకొన్నది. ఏప్రిల్ 2 వ తేదీ సోమవారం నుంచి సాయంత్రం 8 నుంచి 8.30 వరకు టెలివిజన్‌లో ఈ నాట్యాలు న్యూయార్కు మంచి బ్రాడ్ కాస్ట్ చేస్తారు.

"ఆసియా మహాసంస్కృతులు" అనే కార్యక్రమాలను వారం వారం డాక్టర్ కైమన్ కుల్లిన్ నిర్వహిస్తుంటారు ఆయన బ్రూక్లిన్ కాలేజిలో చరిత్రాచార్యుడు ఇండియా సంస్కృతిలోని వివిధ అంశాలను గురించి ఎనిమిది. బ్రాడ్ కాస్టులు చేస్తారు

మిస్ మెట్టెల్ ఫోర్డు ఫౌండేషన్ గ్రాంటు ననుసరించి మద్రాసులో నాట్యం నేర్చుకొన్నది. 1960 జూలైలో మద్రాసులోనే తొలినాట్య ప్రదర్శనం ఇచ్చింది. ఫోర్డు గ్రాంటుక్రింద ఉండవలసిన మూడు సంవత్సరాలే కాక ఆపైన మరొక ఏడుమీద నెలలు కూడా ఇండియాలో ఉంది మద్రాసులోను, మరొక ఏడు నగరాలలోనూ కలిసి 18 ప్రదర్శనాలిచ్చింది.

ఆమె ఒక పత్రికా విలేఖరితో మాట్లాడుతూ, "మద్రాసులో ప్రతి ఇంట భరతనాట్యం నేర్చుకొనే బాలిక ఒకతే ఉంటుంది" అన్నది.

సోమవారం మధ్యాహ్న కార్యక్రమంలో మిస్ మెట్టెల్ భరతనాట్యం గురించి డాక్టర్ కుల్లిన్‌తో చర్చ జరుపుతుంది. వసంత కాలపు చిగురాకులలో బంగారువన్నె చీరాలతో కుట్టినట్టుగా ఒక మద్రాసు దర్జీవాడు తయారుచేసిన ఇచ్చిన దుస్తులు ధరించి ఆమె ఈ నాలుగు నాట్యాలు ప్రదర్శిస్తుంది.

ఈ కార్యక్రమాలలో మార్చి 5 వ తేదీన "ఇండియా ఉపఖండం", మార్చి 12, 19 తేదీలలో "ఇండియాలో సంస్కృతి స్వేషణ". మార్చి 26.న "ఇండియాలో వివిధ విషయాలకు యథాస్థానం" అనే విషయాలమీద టెలివిజన్ బ్రాడ్ కాస్టులు చేయబడ్డాయి.

తక్కిన కార్యక్రమాలు ఇవి. "ఇండియా. దండెత్తిన రాజులు ఆశించిన దేశం" (ఏప్రిల్ 9) "ఇండియా. గాంధీ వాణి" (ఏప్రిల్ 30). "నూతన భారతానని, భాని భారతానని" (మే 7).

వివాద గ్రస్త స్థలంలో గుడిసెల నిర్మాణం

—:(o):—

ఎహెచ్ముద్ గూడాలో గందరగోళానికి దారితీసిన సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, ఏప్రిల్ 1

రెండు వ్యక్తులచే ఒక గంటసేపట్లో ఐదువందల గుడిసెల నిర్మాణంజరిగిన సంఘటన ఒకటి ఇక్కడ పెద్ద సంచలనాన్ని కలిగించింది

పద్మారావు నగర్‌లోని మహమ్మద్ గూడా ప్రాంతంలో వివాదంలోఉన్న ఒక స్థలంపై పురపాలకసంఘం అనుమతి లేకుండా ఈ గుడిసెలు నిర్మాణం జరిగిపోయింది. యిద్దరు భూస్వాములు ఈ భూమి తమదంటే, తమదని వాదిస్తున్నందున, శాంతిభద్రతలకు భంగం జరిగి అక్కడ ఏమీ అల్లరులు జరుగకుండా చిలకలగూడా పోలీసులు అక్కడ తగ్గని భూను ఉంచారు.

శనివారం ప్రొద్దుపోయాక రాత్రికి రాత్రే ఈ గుడిసెలనిర్మాణం జరిగినట్లు ప్రాసిక్యూషన్ కథనంప్రకారం తెలుస్తున్నది.

ఈ సందర్భంలో అసిస్టెంటు పోలీసు కమీషనర్ శ్రీ లియాకత్ అలీఖాన్ పర్యవేక్షణక్రింద చిలకలగూడా పోలీసులు నగర ఐదవ మేజిస్ట్రేటు శ్రీ రామకృష్ణముందు ప్రాసిక్యూషన్ తరపున అభియోగాన్ని దాఖలుచేశారు.

న్యాయంకోసం, ఈ స్థలాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీన పరచుకొని హక్కుదారులు ఎవరని ఋజువైతే వారికి యిస్తే బాగుంటుందని సబిన్ స్పెక్టర్ ప్రార్థించారు.

అనేక కుటుంబాల వారు గత సంవత్సరం లాలాగూడాలో. ఒకనాయకుని వద్ద కొన్న భూమిని ఇప్పుడుకోల్పేయే ప్రమాదం ఏర్పడింది. దానికి కారణం ఈ భూమికి స్వంతదారు మరొకరని తెలుస్తున్నది.

ఈ భూములుకొన్నవారిలో కొందరి దగ్గర రశీదులు ఉన్నప్పటికీ భూమి అమ్మినవారిమధ్య వీరిమధ్య లావాదేవీ వ్యవహారం సివిల్ సంబంధమైనది కాబట్టి పోలీసులుకూడా ఈ విషయం పరిశీలించేందుకు యోగ్యం కలుగచేసుకొనే అవకాశంలేదు.

ప్రజలు విరగబడి చూస్తున్న 'సర్కరామ' చిత్రం

మద్రాసు, ఏప్రిల్ 1

శనివారంనాడు మద్రాసులో ప్రారంభమైన 'సర్కరామ- యుయస్. ఏ.' సినిమానూ గత మూడు రోజులలోనూ 26,000 మందికి పైగా చూచారు.

వాల్ డిస్నీ అపూర్వసృష్టి అయిన ఈ చిత్రపటాలను చిత్రాన్ని చూడటానికి స్త్రీలు, పురుషులు, పిల్లలు నిన్న అరమైలుపొడవున క్యూలో నిలబడ్డారు కనీ. ఆదివారాలలో టిక్కెట్లతో ఈ సినిమా చూడటానికి మే నెల 6 వ తేదీ దాకా రిజర్వేషన్లు పూర్తయినవి. టిక్కెట్లు ఉచితంగా ఇస్తారు.

ఈ సినిమా చూచి హాలునుంచి బయటికి వస్తూ ప్రేక్షకులు ఇది "అద్భుతం, అమోఘం" అని వర్ణిస్తున్నారు.

హాలులో సినిమా చూస్తున్నప్పుడు పిల్లలు. పెద్దల ముఖభావాలు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నవి. డెట్రాయిట్ కార్లనగరంలో కార్లు ప్రేక్షకులు చుట్టూ దోసకపోతున్నప్పుడు చిచ్చారిమతాతి పొందిన ప్రేక్షకుల నుంచి కిక్కలు వినిపిస్తున్నవి.

తేహాపేట కాంగ్రెసు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జిహోడిషిక్ డోమ్‌లో ఏర్పాటైన ఎయిర్ కండిషన్ థియేటరులో ప్రదర్శించబడుతున్న సర్కరామ రోజుకు 19 ఆటలు వేస్తున్నారు. ఒక్కొక్క ఆటకు 600 మందివారా చూడవచ్చును.

అమెరికాలో ముఖ్యవిశేషాలను చూపే 22 నిమిషాల రంగుల ఈ సర్కరామ ప్రదర్శనాన్ని ఇండియాలో అమెరికా సమాచారశాఖ ఏర్పాటు చేసింది.

మద్రాసు గవర్నరు విష్ణురాంమేధి శనివారంనాడు సర్కరామప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసినప్పుడు, ఈసినిమా చూడటం అద్భుతమైన చక్కని అనుభూతి అని వర్ణించారు.

కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణసంస్థ

—*—

ఆర్థిక పరిశీలనాగోష్ఠి సమాప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 1

హైదరాబాదులో యూనిఫ్‌గూడాలోని కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణసంస్థ యేర్పాటుచేసిన ఆర్థిక పరిశీలనా గోష్ఠి 1962 మార్చి 31 తేదీన ఆఖరయింది. ఈ సంస్థ యేర్పాటుచేసిన గోష్ఠులలో యిది రెండవది. కేంద్ర లఘు పారిశ్రామిక వ్యవస్థకుచెందిన 60 మంది ఉద్యోగులు యీ గోష్ఠిలో పాల్గొన్నారు

ఆర్థిక పరిశీలనా పద్ధతులూ, వాటి లక్ష్యాలనుగురించి, లఘు పరిశ్రమను త్వరితంగా అభివృద్ధిచేసేందుకు ఆర్థిక పరిశోధనలు కూర్చగల దోహదాన్ని గురించి యీ గోష్ఠిలో చర్చించారు.

ఈ గోష్ఠిలో ప్రసంగించినవారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక శాఖ కార్యదర్శి, శ్రీ ఐ.కె. నాయుడు హైదరాబాదులోని భారత ఆర్థిక విద్యాసంస్థ డైరెక్టరు. ప్రొఫెసర్ ఎస్.వి. అయ్యర్, ఫోర్డ్ ఫౌండేషనుకుచెందిన డాక్టర్ కె. ఇస్టెలోనిస్, ప్రొఫెసర్ పిటర్ కింగ్. ఆర్. వి. బింటస్, కేంద్ర లఘు పారిశ్రామిక వ్యవస్థలో ఆర్థిక పరిశీలనాశాఖ డైరెక్టరు డాక్టర్ ఎస్. ఎల్. శర్మ, పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాలు ప్రొఫెసర్ ఎ. డి. జోరా వున్నారు.

గుజరాత్‌లో దొంగతనాల కేసుల సంఖ్య పెరుగుదల

రాజకోట ఏప్రిల్ 1.

రాష్ట్రంలో మొత్తం మీద గత రెండు సంవత్సరాల్లో దోపిడీల సంఖ్య తగ్గినట్లు లెక్కలు వెల్లడిస్తున్నది కాని మామూలు దొంతనాలలో పోలీసు మంత్రి ప్రభుదాస్ పటేల్ సభ్యుడి ఇచ్చిన సమాధానం ప్రకారం 1959-60-61వ సంవత్సరాల అంకెలు యిలా ఉన్నాయి. వరుసగా ఈ దొంతనాలు 30,072;33,641 35,768 యీ మూడేళ్ళకు ఉన్నాయి

నవఫెడ్

బొలారంపౌరులచే మంత్రులకు సన్మానం

సికింద్రాబాదు ఏప్రిల్ 1

లఘుపరిశ్రమలశాఖామంత్రి డాక్టర్ లక్ష్మీనరయ్య, కార్మికశాఖామంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి ప్రభృతులను బోలారం విలాసులు కొందరు నేడు సన్మానించారు. శ్రీ జి. మంగలాల్ సురేష్ అధ్యక్షతవహించారు.

డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ తనబాల్య దశలో బోలారంతో తనకున్న సంబంధాలను గురించి మాట్లాడి ప్రజల సహకారాన్ని కోరారు.

బోలారం పేరులు ఎదుర్కొంటున్న నాటి ఎద్దడి, నిరుద్యోగ సమస్యల నివారణకు కృషి చేస్తానని గురుమూర్తి హామీ యిచ్చారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో శ్రీయుతులు హరిమొహందర్ సింగ్ బేడా, ఆర్. కృష్ణయ్య జె.ఎన్. వీరయ్య ప్రభృతులుకూడా ఉన్నారు. శ్రీ టి. ఆర్. నరసింగరావు కృతజ్ఞతలను తెలియజేశారు. (స్వ.వి.)

బీరుట్‌లో సంఘర్షణలు

బీరట్, ఏప్రిల్ 1

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను సమర్థిస్తూ పోలీసుల సరిహద్దులో దిండ్రా సికియలో నిన్న ప్రదర్శనలు జరిగాయని లిబనాన్ కల్పిక లలో వార్తలు తెవున్నాయి.

ఈ ప్రదర్శనలలో జరిగిన ఘర్షణల వలన ఇద్దరు సిరియన్ సైనికాధికారులు ముగ్గురు సైనికులు చనిపోయినట్లు సిరియామండి లిబనీస్ రాజధానికి వస్తున్న యాత్రికులు తెలిపారని ఈ వార్తలు ఆ సాదించాలు.

బైబిల్‌కు గిరాకీ పెరుగుదల: ఒక్కనెలలోనే 40 లక్షల ప్రతుల అమ్మకం

లండన్ ఏప్రిల్ 1

1961 సంవత్సరం మార్చి నెలలో ప్రచురించి నప్పటినుంచి దిన్యూఇంగ్లీష్ బైబిల్ న్యూ టెస్టమెంట్ అనే బైబిలు ప్రతులు దాదాపు 4,000 000లు అమ్మబడ్డాయనీ సంయుక్త ప్రచురణకర్తలయిన ఆక్స్‌ఫర్డ్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాల ముద్రణాలయవారు చెల్లడిచేశారు. అమెరికాలో 1,260,000లు అమ్మబడ్డాయి. మిగతా వాటిల్లో కొన్ని బ్రిటన్‌లో అమ్ముడు బొంబాయి మరికొన్ని యితర దేశాలకు బ్రిటన్ నుంచి పంపించబడ్డాయి. ప్రచురించబడకముందు మొదటి సంవత్సరంలో 1,000,000 ప్రతులు అమ్ముడు బోవచ్చునని అంచనా వెయ్య బడింది.

ఆరిన దీపాలు తెచ్చిన బెడదలు

సికింద్రాబాదు, ఏప్రిల్ 1

పదేపదే విద్యుద్దీపాలు చటుక్కున ఆరిపోవడంవల్ల సికింద్రాబాదు నగరంలో పరిశ్రమలకు పెద్దదెబ్బ ఏమీ తగలక పోయినప్పటికీ, మామూలు ప్రజలకు మాత్రం ఈఅనుభవం తనిపీడగానే పరిణమించింది, మోండా మార్కెట్‌లో దీపాలు ఆరిపోగానే పళ్ళువులు చెదిరి పరుగులు తీసి కొందరికి దీకొన్న కారణంగా వారు క్రింద పడిపోయారు. మెట్టుగూడాలో ఒక తల్లి, శిశువుకు అన్నం తినిపిస్తూ ఉండగా దీపాలు ఆరిపోయాయి. శిశువు ఉలిపాడక గొంతుకు ఏదో అడ్డు పడినట్టై ఉక్కిరి బిక్కిరి కాసాగింది. తల్లి శిశువు వీపుమీద ఒక గుద్దు గుద్దగా గొంతులో పదార్థం బైటికి ఊడిపడింది. పాపం, ఒక హోటలు ప్రొప్రయిటరు, దీపాలు ఆరినవేళలో బిల్లులు చెల్లించకుండా జారుకున్నవారిని ఏమీచేయలేక పోయాడట!

ఆల్విన్ ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమం

—:(o):—

వాటాలు కొనడం ద్వారా ప్రభుత్వం సహకరించ గలదని ముఖ్య మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 1

ఆల్విన్ ఫ్యాక్టరీవారు విస్తృత కార్యక్రమాలకు పెడుతున్న కొత్త పెట్టుబడిలో ప్రభుత్వం వాటాలు కొంటుందని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ కంపెనీలో ప్రస్తుతం ఉన్న 49 శాతం వాటాతో పాటే ప్రభుత్వం కొత్త పెట్టుబడిలో కూడా కలిగి ఉంటుందనికూడా ముఖ్యమంత్రి తెలిపారు. కంపెనీ విస్తృత కార్యక్రమాలకు మరో 80 లక్షల రూపాయలను వెచ్చించ నున్నది. వాటాలో మరో 5 శాతాన్ని హెచ్చించడానికి కూడా ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్వహణదారులయిన విర్లాలతో ఒప్పందం కుదుర్చుకున్నది.

ఫ్యాక్టరీ ఆర్థిక లాభాలు గడిస్తున్నందున ప్రభుత్వం హెచ్చు వాటాలను కొనాలని శాసనసభల అంచనాలసంఘం చేసినసూచనను విలేకరులు ప్రస్తావించగా ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ప్రస్తుతంఉన్న వాటాల శాతాన్నే మరి కొంతకాలం కొనసాగించ గలగినట్టు వ్యక్తపరచారు.

రోడ్డు రవాణా సంస్థను రద్దు చేయాలని శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ, వారి వాదనకు లొంగిపోయే ప్రసక్తి ఉండబోదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. సంస్థ నిర్వహణలో లోపాలున్నమాట వాస్తవమే వాటిని సరిదిద్దుకోడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు.

జాతీయీకరణ అంటెల వారిగా ప్రవేశ పెట్టబడుతుందని, మూడవ ప్రణాళికాంతానికి పూర్తి కావచ్చని కూడా ఆయన ఆశాభావం ప్రకటించారు.

ప్రకాశం ఆనకట్ట క్రింద ఉన్న భూములను విక్రయించే విషయమై మంత్రివర్గం పరిశీలిస్తున్నదని అన్నారు. ప్రాజెక్టు వ్యయంలో కొంతైనా రాబట్టేందుకు ఈ భూములను విక్రయించాలని లోగడ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ముఖ్య మంత్రి సమర్థించారు.

రాజధానిలో విద్యుచ్ఛక్తి సరఫరా విషయం ప్రస్తావిస్తూ, ఈ కొరతను నివారించేందుకు. రామగుండం, హుస్సేన్ సాగర్ ధర్మల్ స్టేషన్లను విస్తృతపరచే పథకానికి విదేశమారక ద్రవ్యం సేకరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

మద్యపాన నిషేధంపై ప్రభుత్వ విధానంలో మార్పు ఉండబోదనికూడా ఆయన పునరుద్ఘాటించారు.

వేతనాల స్కేళ్లలో అసమతుల్యతలు

పరిశీలిస్తామని కౌన్సిల్‌లో ఆర్థిక మంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 31

వేతన సంఘం సిఫారసుల మేరకు సవరించ బడిన ప్రభుత్వఉద్యోగుల వేతనాల స్కేళ్లు వర్తించని వారివిషయం, తుమాతన స్కేళ్ల అసమతుల్యతల ఏర్పడ్డ విషయాలను ప్రభుత్వం పునః పరిశీలన జరుపుతుందని ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నేడుకౌన్సిల్‌లో తెలియ జేశారు ఈ విషయం ప్రభుత్వ దృష్టికితెస్తూ శ్రీ పి. వి. రాఘవాచారి కదితరులు చేసిన ప్రసంగానికి సమాధానమిస్తూ ప్రభుత్వోద్యోగుల జీతపు స్కేళ్లు 1958 సంవత్సరంలో సవరించ బడ్డాయని ఆర్థికమంత్రి అన్నారు.

కేంద్రప్రభుత్వ, మైసూరు రాష్ట్ర ప్రభుత్వం, మద్రాసురాష్ట్ర ప్రభుత్వాలు నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఇస్తున్న కరువుభత్యాలను మూలవేతనంలో కలిపారని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అటుంటే చేసిందనీ, అయితే ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం కనీసం లాభం అయిదు రూపాయలైనా చేకూర్చాలనిజాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సూచన జరిగిందని మంత్రి అన్నారు.

దీనివలన 60 లక్షల రూపాయల అధికవ్యయం జరుగుతుందని కూడా మంత్రి అన్నారు.

దేశమంతటా వైమానిక దినోత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

వైమానిక దళ 26 వ వార్షిక దినోత్సవం నేడు దేశమంతటా విజయవంతంగా జరిగింది.

ఈ సందర్భంలో వైమానిక ప్రదర్శనలు, విమాన పరికరాల ప్రమాద ప్రదర్శనలు, క్రీడోత్సవాలు ఏర్పాటు చేశారు.

ఢిల్లీలో భారత ప్రధాన వైమానిక దళాధికారి ఏర్ మార్షల్ ఇంజనీర్ ఎర్పాటుచేసిన విందుకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కేంద్ర మంత్రులు శ్రీ మొరార్జీ దేశాయ్, డాక్టర్ సుబ్బరాయన్, రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్తా రఘురామయ్య, కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, పార్లమెంటు సభ్యులు, నౌకాదళాధికారి వైస్ అడ్మిరల్ కథారి హజిరయ్యారు.

ప్రపంచంలోని ప్రజలందరికీ శాంతి, పరిశ్రమ స్వేచ్ఛ, సమానత్వం, సంఘీభావం, సంతోషాలను కలిగించడం కోసం

సోవియట్ యూనియన్ నవ కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మిస్తోంది!

—:(o):—

ఏ విధంగా చేస్తున్నదో మీరు తెలుసుకొన గోరినట్లయితే సరిక్రొత్త సోవియట్ భూమి ప్రచురణలను చదవండి :

1. కమ్యూనిస్టు నిర్మాణ సమస్యలు : (ఇంగ్లీషులో దొరుకును) — 80 పిపి — 0-80 న.పై.
2. మానవుని లాభం కోసం : (సి. పి. ఎస్. యు. వారి నూతన కార్యక్రమం అనుసరించి తలపెట్టిన ముఖ్య ఆర్థిక కార్యక్రమాలపై సేకరించిన వ్యాసాలు). — 60 పిపి — 0-25 న.పై.
3. సమస్త ప్రజానీకం పరిస్థితి : (సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని, సోవియట్ దేశాన్ని అభివృద్ధి చేయడానికి ఉత్పన్నమయ్యే సమస్యలపై సేకరించిన వ్యాసాలు) (ఇంగ్లీషులో దొరుకును) — 60 పిపి — 0-25 న.పై.
4. ప్రపంచంలో శాంతిని కమ్యూనిజం నెలకొల్పుతుంది ; (ఇంగ్లీషులో దొరుకును) — 50 పిపి — 0-30 న.పై.
5. సోవియట్ల భూమి : (సోవియట్ యూనియన్‌లో ప్రజాజీవనంలోని వివిధ విషయాలకు సంబంధించిన సమాచారం) (ఇంగ్లీషులో దొరుకును) — 40 పిపి — 0-20 న.పై.
6. పారిశ్రామిక రంగంలో సోవియట్ యూనియన్ ఏ విధంగా అత్యున్నత స్థానాన్నలంకరించింది ? (ఇంగ్లీషులో దొరుకును) — 60 పిపి — 0-20 న.పై.
7. యు ఎస్. ఎస్. ఆర్. లోని నేషన్స్ : (సోవియట్ యూనియన్‌లో తూర్పుదిశన వున్న రిపబ్లిక్స్‌లో ప్రజాజీవనానికి సంబంధించిన కొన్ని విషయాలు) (ఇంగ్లీషులో లభించును) — 60 పిపి — 0-15 న.పై.
8. యథేష్టమైన సమాజాన్ని సోవియట్ ప్రజలు యే విధంగా నిర్మిస్తున్నారు ? (ఇంగ్లీషులో లభించును) — 50 పిపి — 0-30 న.పై.
9. కమ్యూనిజము, స్లానింగు ; (ఇంగ్లీషులో లభించును) — 35 పిపి — 0-15 న.పై.

దేశ మంతటా ఉన్న మా ఏజంట్ల నుంచి పొందవచ్చును
లేక దిగువ చిరునామాల నుంచి నేరుగా తెప్పించుకొన వచ్చును :

సోవియట్ దేశ ఆఫీస్,
దున్ కెల్డ్, 2 వ అంతస్తు,
హార్నెస్ రోడ్
బొంబాయి-8

సోవియట్ దేశ ఆఫీస్
1/1 వుడ్‌స్ట్రీట్
కలకత్తా-16

సోవియట్ ల్యాండ్ ఆఫీస్
25 బారఖాంబా రోడ్,
పోస్టుబాక్స్ నెం. 241,
న్యూఢిల్లీ-1

"సంజీవయ్యకు నచ్చచెప్పడానికి నేను ఏవ్యక్తినీ నియమించలేదు"

—:(o):—

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి ప్రకటన: పళ్ళంరాజు పి.సి.సి. అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించినట్టు వెల్లడి

ఈ నెల 18 న నూతనాధ్యక్షుని ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 1

నూతన మంత్రి వర్గంలో చేరవలసి దిగా శ్రీ డి సంజీవయ్యకు నచ్చ చెప్పడానికై తాను ఒక వ్యక్తిని నియమించినట్టు కొన్ని పత్రికలలో ప్రకటితమైన వార్తలు సత్యదూరమైనవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఖండించారు

నూతన మంత్రి వర్గంలో చేరే విషయంలో కాని, లేక తనతో సంప్రతించే విషయంలో కాని, శ్రీ సంజీవయ్యకు నచ్చ చెప్పేందుకై ఎవరిని నియమించ లేదని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. శ్రీ సంజీవయ్య మంత్రి వర్గంలో చేరే విషయంలో ఉన్నత స్థాయి చర్చల ప్రసక్తి కాని అదో స్థాయి చర్చల ప్రసక్తి, కాని లేదని ఆయన అన్నారు. పార్టీకి నాయకుడైన తనతో ఎవరైనా వచ్చి కలుసుకొని మాట్లాడ వచ్చునని శ్రీ సంజీవరెడ్డి వివరించారు. శ్రీ సంజీవయ్యకు తాను మంత్రి వర్గంలో చేరవలసిందిగా కోరడం ఎంతో హృదయపూర్వకంగాను, మర్యాదతోను చేసిన పనియే నని ఇప్పటికీ ఈ అభిప్రాయం యథా పూర్వకంగానే ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు శ్రీ సంజీవయ్య మంత్రి వర్గంలో చేరడానికి నిరాకరించిన పక్షంలో మరెవరికైనా అస్థానంలో మంత్రిగా చేర్చుకునే అవకాశం ఉన్నదా అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా ఇప్పుడు ఈ విధమైన ప్రశ్నలకు జవాబు లేదని ఆయన జవాబు చెప్పారు శ్రీ సంజీవయ్య ఢిల్లీ పర్యటనాన్ని గురించి పత్రికా విలేఖరులు ప్రశ్నించగా. ఆ విషయాన్ని తాను పత్రికల ద్వారానే తెలుసుకున్నానని ముఖ్య మంత్రి జవాబు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్ష పదవికి శ్రీ పళ్ళం రాజు రాజీనామా సమర్పించారని కూడా ముఖ్యమంత్రి విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఈ నెల 18 వ తేదీన ఎ.పి.సి.సి. సర్వసభ్య సమావేశం జరుగ గలదనీ, అప్పుడు నూతన అధ్యక్షుని ఎన్నుకొనడం కూడా జరుగుతుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దేశంలో శాస్త్రీయ పరిశోధనలు

—*—

నిర్వహించే ఉద్దేశం రక్షణశాఖకు లేదని శ్రీమీనన్ స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 1

దేశంలో శాస్త్రీయ పరిశోధనా కార్యక్రమాలను నిర్వహించే ఉద్దేశం రక్షణ శాఖకు లేదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి సాయంకాలం ఇక్కడ స్పష్ట పరిచారు.

శాస్త్ర వేత్తలు పరిశోధనలు నిర్వహిస్తున్నారనేది అందరూ ఎరిగిన విషయమేనని, రక్షణశాఖ ఆ రంగంలో ప్రమేయం పెట్టుకో రాదని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శాలిస్బరీ, ఏప్రిల్ 1

గతసంవత్సరంలోరొడీషియా న్యాసాలాండ్ సమాఖ్య బ్రిటన్ కు 103,000,000 పౌనుల పౌగాసును వంపించినట్లు యిక్కడ విడుదలైన అంకెల్నిబట్టి తెలుస్తున్నది.

ఆకాశవాణి

మంగళవారం 3-4-62

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కిరణ (విజయవాడ నుండి రిలే) 7-20 ఫిల్మ్ సాంగ్ వరకు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 శంకరరావు: నిరాశ్ 8-45 ప్రసార సమాప్తి..

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 జి. ఎస్ జానార్దనరావు 1-15 మంత్ర సంగీత్ 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్యాంసులు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు నివరకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు నివరకు 2-30 వాతావరణ సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 శాస్త్రీయ సంగీతం 6-30 సగరవాణి 7-00 తెలుగులో వార్తలు, 7-15 మరాఠీ వార్తలకు 7-30 స్పోర్ట్స్ వైకి 7-40 చిత్రాల రంగీతం 7-45 రేడియో వార్తా సమీక్ష 7-55 చిరామ సంగీతం 8-00 ప్రాంతీయ (ఉర్దూ) 8-10 చిరామ సంగీతం 8-15 ప్రేక్షకుల ఉత్తరాలకు జవాబులు 8-30 టి. జి. ఎస్. వీర రాఘవాచారి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 రాత్రి నక్షత్రం 11-00 వాతావరణ మాచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

10.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

సా: ప్రసారము 1 (కరువాయి)

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వరకు 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరకు 2-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి 2-30 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి

50.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరకు గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 హైదరాబాద్ వీధి 8-00 లయచిత్రం: ఆదిశాంతి 8-15 హైదరాబాద్ ఎ వరకు 9-15 శాస్త్రీయ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వరకు 11-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (850 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని: 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కిరణ 7-30 జి. కె. సుబ్రహ్మణ్యం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేర్లపుట్టు శ్రీల కార్యక్రమం 1-30 కె. కె. సుబ్రహ్మణ్యం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య సంధిని (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-45 బిస్మిల్లా బృందం: కజరీలు కచేరీ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 రేడియో వార్తా ప్రసారం 9-30 హైదరాబాద్ ఎ వరకు 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు గెజెటులో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

లోక్‌సభకు ఎన్నుకోబడిన అభ్యర్థుల పేర్లు, వారి నియోజకవర్గాల పేర్లు 1962 మార్చి 30వ తేదీన వెలువడిన భారతప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రకటించారు.

ప్రజా ప్రాతినిధ్యచట్టం (1961)లో 67 సెక్షను నిబంధనల క్రింద యీ ప్రకటన జరిగింది.

లోక్‌సభ 'చట్టబద్ధంగా నిర్మితమయింది' అన్న ప్రకటన 1962 ఏప్రిల్ 3వ తేదీన వెలువడుతుంది

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E.E., Editor: Gora Sastri.

ఇరియన్ సమీపంలోని వైగోడ్వీపం విముక్తి

డచ్ సేనలు తిరోగమించినట్టు జకార్తా రేడియో ప్రకటన

జకార్తా ఏప్రిల్ 1

పశ్చిమ ఇరియన్ తీరానికి 25 మైళ్ళ దూరంలో ఉన్న వైగోడ్వీపాన్ని డచ్ పాలననుంచి విముక్తి చేసినట్టు జకార్తారేడియో నేడు ప్రకటించినది.

వైగోలో డచ్ సైనికులకు, ఇండోనీషియన్ విముక్తి ఉద్యమ స్వచ్ఛంధ సైనికుల మధ్య ఇటీవల కాల్పులు జరిగాయనీ ఎడుటి పక్షానికి చెందిన ఒక సైనికుడు మరణించాడనీ. డచ్ ప్రభుత్వ ప్రకటించింది.

వైగోద్వీపం ఇప్పుడు డచ్ పాలనను ప్రతిఘటించిన దేశభక్తి పూరితుల ఇండోనీషియన్ ప్రజల ఆధీనంలో ఉన్నదని జకార్తారేడియోవివరించింది

విమోచనోద్యమ బలాలను డచ్ సేనలు ప్రతిఘటించ లేకపోయిన పనీ డచ్ బలాలు తిరోగమించాయని జకార్తా రేడియో వివరించినది.

ప్రస్తుత పరిస్థితులలో ఇరియన్ విముక్తి సైనికచర్య మినహా మార్గాంతరం లేదని తమ దేశ ప్రజలకు సమ్మతం కలిగినదనీ పారిస్‌లోని ఇండోనీషియన్ రాయబార కార్యాలయం నిన్న ఒక ప్రకటన చేసింది.

ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం

జనసంఘం అధ్యక్షుని అభిప్రాయం

రాజమండ్రి ఏప్రిల్ -1

భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రజావసర వస్తువుల ధరల పెరుగుదల కారణంగా ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం పెంపుదల చెయ్యాలని యోచించడం ముదావహమన్నారు. ఇది ఎంతో ముందుగా యోచించి నిరణయించి వుండవలసిన దన్నారు. ధరలను అదుపులో పెట్టలేక పోయినందువల్ల కరువు భత్యం పెంచవలసి వచ్చిందనీ 1939 ధరలు ఒకరకంగా స్థిరకరణగా తీసుకుంటే అప్పుడు 100 పాయింట్లు వున్నధర 1961 నాటికి 414 పాయింట్లుగా పెరిగిందనీ కరువుభత్యపు పెంపకం యీ ధరల పెరుగుదల దారు ధామాషా వుండటం లేదని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల విషయం మరీ అధ్వాన్నంగా వున్నదని తెల్పారు. 1939లో నెల 18 రు. 30/-లు జీతం తీసుకొని ఉద్యోగులకు యీనాడు రు. 90 లు యిస్తున్నారు. ధరల పెరుగుదల దామాషాను బట్టి నెలకు 132/-లు యివ్వటం ధర్మమన్నారు. మద్రాసు ప్రభుత్వం కరువు భత్యాన్ని పూర్తిగా జీతంలో కలిపి వేయగా మనరాష్ట్రం దురదృష్ట వశాత్తు అట్లు చేయలేదని విచారం వెల్లడించారు సిబ్బందిలో నిస్పృహ పెరగకుండా సముచితచర్య సత్వరం తీసుకోవడం చాలా అవసరమని హెచ్చరించారు. (స్వ.వి)

సాహితీ వేత్తలకు అకాడెమీ బహుమతులు

ఉపరాష్ట్రపతిచే ప్రదానం

న్యూఢిల్లీ, మార్చి 31

సమాజాన్ని బాధపెడుతున్న కీడును తొలగించడానికి సాహితీ వేత్తలుకృషి చేయాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ శర్వేపల్లి రాధాకృష్ణ నేడు సాహిత్య అకాడెమీ జాతీయ బహుమతి ప్రదానోత్సవ సభలో అభిభాషించారు.

వివిధ భారతీయ భాషలలో ఉత్తమ గ్రంథాలు రచించిన 18 మంది రచయితలకు ఉపరాష్ట్రపతి అకాడెమీ బహుమతులను అందచేశారు, అకాడెమీ అధ్యక్షుడు త్రిభాని నెహూర్ అస్వస్థత కారణంగా సభకు హాజరు కానందున డాక్టర్ రాధాకృష్ణ బహుమతులను ప్రదానం చేశారు.

హృద్రోగనిర్మూలనోద్యమం

శాన్ఫ్రాన్సిస్కో మార్చి 31.

హృద్రోగాన్ని రాకుండాచేసేందుకు అవలంబించాల్సిన మార్గాలను గూర్చి ప్రజలకు తెలిపేందుకు ఒక ప్రజా విద్యా కార్యక్రమాన్ని ఆస్ట్రేలియా నేషనల్ హార్ట్ ఫౌండేషన్ వారు తయారు చెయ్యడం ప్రారంభించారు. ఆస్ట్రేలియాలోని అన్నిరాష్ట్రాల నుంచి ప్రతినిధులు యీఫౌండేషన్ యొక్క ప్రథమ సమావేశానికి (రేఎడ్యుకేషన్ కమిటీ వారి) ప్రజలకు హృద్రోగాన్ని గూర్చి అవిరాకుండా ఉండేందుకు ఎలాంటి సలహా యివ్వాలి అనే విషయాన్ని చర్చించేందుకు హాజరయ్యారు. నేషనల్ హార్ట్ ఫౌండేషన్ 10 నెలల క్రితం స్థాపించబడింది హృద్రోగాల మీద పరిశోధన చేసే వారికి యీ సంస్థ ఆర్థికారాన్నిచ్చింది— (సఫెన్)

తప్పుల తడకలతో ప్రశ్నాపత్రాలు

హైస్కూల్ పరీక్షలపై ఫిర్యాదులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31

ఇప్పుడు జరుగుతున్న మల్టీపర్పస్ హైస్కూల్ పరీక్షల ప్రశ్నా పత్రాలు తప్పుల తడకలతో కూడుకొన్నవని అభ్యర్థులనుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.

ముఖ్యంగా సోషల్ స్టడీస్, సైన్సు ప్రశ్నా పత్రాలలో ఒకే విషయాన్ని తెలుగులో అనేక విధాలుగా పేర్కొన్నారని ప్రశ్నా పత్రం ఇంగ్లీషు ప్రతి కోరినప్పుడు యివ్వడం అవసరమని విద్యార్థులతల్లి దండ్రులుభావిస్తున్నారు.

నగరంలో ఒకానొక పరీక్షా కేంద్రంలో అధికారులు లెక్కల పత్రానికి సవరణ ప్రకటించారనీ, నిజానికి ఆ సవరణ సరైనది. కాదని దానితో అభ్యర్థులు మరింత తికమక పడ్డారని ఒక విద్యార్థి తండ్రి మా విలేకరితో అన్నారు.

అల్జీరియా అల్లర్లు

46 మంది పౌరుల నిర్బంధం

బోర్డేక్స్ (అల్జీరియా ఏప్రిల్ 1

శ్వేత జాతి రహస్య సైనిక సంస్థపై దాడి జరిపిన సందర్భంలో దక్షిణ దళాలు 46 మంది అరస్టు కావింపబడ్డట్లు పోలీసు వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆయుధాలు మందు గుండు సామగ్రి కూడా వారినుండి వశపరుచుకోవటం జరిగింది.

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి చర్చ

ఈ నెల 10 వ తేదీన సమావేశం జరగాలని బ్రిటన్ అంగీకరించినదట

కరాచీ, ఏప్రిల్ 1

కాశ్మీర్ సమస్యపై చర్చను పునః ప్రారంభించే నిమిత్తం ఈ నెల 10 వ తేదీన భద్రతామండలి సమావేశం కావాలని బ్రిటన్ అంగీకరించినట్టు లాహోర్ 'సివిల్ అండ్ మిలటరీ గజెట్'లో నిన్న ప్రకటించినది.

బ్రిటిష్ అధికారవర్గానికి చెందిన వారు తెలిపినట్టు ఈ పరిణామం లండన్ విలేఖరి పై వార్తను పంపారు.

భద్రతామండలి సమావేశం జరగాలని అంగీకరించినంత మాత్రాన బ్రిటన్ వైఖరి మారినట్టుగా భావించరాదనీ, ఐక్యరాజ్య సమితిలో కాశ్మీరుపై రభసవల్ల ఉభయదేశాల సంబంధాలు చెడటం మినహా ఫలితం ఉండదనీ బ్రిటన్ ప్రభుత్వం భావిస్తున్నదనీ ఆ విలేఖరి తెల్పారు.

కాశ్మీర్ సమస్యపై పరిష్కారానికై పాకిస్తాన్ గట్టిగా కోరే పక్షంలో సోవియట్ కూటమి దేశాలు, ఆసియా ఆఫ్రికా దేశాలు ఇండియాను వ్యతిరేకించబోవనీ, పాకిస్తాన్‌కు ఫలితం శూన్యం కాగలదని బ్రిటన్ అధికార వర్గాలవారు భావిస్తున్నారని ఆ విలేఖరి పేర్కొన్నారట.

మంత్రులకు సికింద్రాబాదు జవుళి వర్తకుల సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, మార్చి 31

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమంలో సహకరించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు వర్తకులను ఉద్బోధించారు.

సికింద్రాబాదు జవుళీవర్తకుల సంఘం ఏర్పాటుచేసిన సన్మానసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ. వర్తకులు న్యాయమైన లాభాలు ఆర్జిస్తూ, సమాజ శ్రేయస్సుకు గాను పన్నులు చెల్లించడానికి అడ్డుచెప్పరాదని అన్నారు.

మంత్రి గురుమూర్తి మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి ప్రతిభను బహు విధాల ప్రసంశించారు.

క్యూబాతో ఈక్వెడార్ సంబంధాల తెగతెంపులు

గయాక్విల్ ఏప్రిల్ 1

క్యూబాతో సంబంధాలను తెగత్రెంపులు చేసుకోవడానికి నిశ్చయించినట్టు ఈ క్వెడార్ ప్రభుత్వం గతరాత్రి క్యూబారాయబారికి తెలియ జేసింది.

తొలి వార్తలు

అభివృద్ధి, సాంఘిక సంక్షేమ, ప్రభుత్వ మంత్రుల ముగ్గురి రాజీనామాలనూ తాను అంగీకరించినట్టు అధ్యక్షుడు జూలియా ఆరోపియన్ మార్రాయ్ ప్రకటించారు విదేశీ వ్యవహారాలు రక్షణ, పబ్లిక్ వర్క్స్, నీచార, ఆర్థికశాఖల మంత్రులు మాత్రం తమ పదవులను నిర్వహిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాజీనామా ఇచ్చినవారిలో ప్రభుత్వ మంత్రి లిసరలి పజానికీ, అభివృద్ధి శాఖామంత్రి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి రామ పజానికీ, అభివృద్ధి శాఖా మంత్రి మిత వాద పజానికీ చెందిన వారు.

లిబరల్ వాదులలో కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

క్యూబా సంబంధాలు తెగ తెంపులుచేసుకోవాలనే సమస్యపై త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నట్లు ఆ కార్యక్రమం సైనికదళాల ఆధ్వర్యంలో జరుగుతుందనీ అధ్యక్షుడు ప్రకటించారు.

క్యూబాతో తక్షణమే సంబంధాలను తెగతెంపులు చెసుకోవాలనే న్యాయోన్మాద సైనిక దళాల కోరికను మాత్రం తిరస్కరించడం

మంత్రి దగ్గరనుంచి ఆఖరి తరగతి సైనికుని వరకూ అందరూ కమ్యూనిజానికి వ్యతిరేకులేనని క్యూబాతో సంబంధాలను స్వస్తిచెప్పాలనీ ఈక్వెడార్ అధాన సైనిక దళాధిపతి కల్నల్ ఆరేగ్వియు గత శుక్రవారం ఒక ప్రకటన చేశారు అయితే తెగతెంపులు రాజ్యాంగ బధంగా జరగాలన్నారు.

గత శుక్రవారం రాత్రి జరిపిన కమ్యూనిస్టు అనుకూలురపై కాల్పు వాయుప్రయోగం చేసి గుంపును పోలీసులు చెదరగొట్టారు.

రువాండా ఉరిండీలో కల్లోలాలు

బెల్జియం ప్రభుత్వ సైన్యాలను పంపినట్లు వార్త

ఉసంబూరా, ఏప్రిల్ 1,

బెల్జియుల ధర్మకర్తృత్వ పాలనలో ఉన్న రువాండా ఉరిండి ఈ రాష్ట్ర ప్రాంతాలలో బియుంబా, గాట్సిబూమండలాలలోని బహిరుటు వాటుసే సితెగల మధ్య సాయుధ సంఘర్షణ చెలరేగగా ప్రభుత్వం సైన్యాలను పెరాచూటే లద్వారాఅక్కడదింపినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

మిల్టన్, ఏప్రిల్ 1

అమెరికా ఫ్లోరిడా రాష్ట్రంలోని మిల్టన్ పట్టణంలో నిన్న సంభవించిన తుఫానులో 15మంది మరణించారు.మరి 50 మంది గాయపడ్డారు.

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించారా కయా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

డబ్బుతో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ వారైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విరమము (మాసికపు, త్రైమాసికము, అర్ధ సం., వార్షిక)
- యూనిట్ పేరు (ఇంకను పాత యూనిట్ మీ పట్టా కలిగివున్నట్లయితే)

ప్రీమియం సకాలం చేయుటకు కార్యాలయపు నోటీసుతోనే పంపబడిన కార్డుతో పాటు మీ పట్టా నెంబరు తెలిపి మీ పేరు మీద ఒక కార్డు వ్రాసి పంపండి. అందులో ఆ కార్డుతో పాటు కార్యాలయమునకు పంపాలి మీకు పట్టాలు పంపబడగలవు.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే జాప్యానకు మీకు ఆగత్తువు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

AIP/LIC/AS-140 TEL.

సకల లాంఛనాలతో బెన్ బెల్లా ప్రభృతులకు కైరోలో మనస్వాగతం

కైరో, ఏప్రిల్ 1

ఇటీవలనే ఫ్రెంచి కారాగారాలనుంచి విడుదలయినఅల్జీరియా ప్రవాస ప్రభుత్వ ఉపప్రధాని బెన్‌బెల్లా. మరో ముగ్గురు అగ్రనాయకులు నిన్న ఇక్కడికిరాగా విదేశ ప్రభుత్వాధినేతలవలే సమస్త లాంఛనాలతో సహా ఈజిప్ట్ ప్రభుత్వ నాయకులు వేలాదిప్రజలు స్వాగతమిచ్చారు.

తిమూసాశ్రయం నుంచి నగరములోకి వెళ్ళే మార్గాన్ని పతాకాలతో అలంకరించారు. వేలాది ప్రజలు జీప్స్ అధ్యక్షుసారీ నరీ కూర్చొని కారులో వెడుతున్న అల్జీరియన్ విప్లవ నాయకులకు హర్షధ్వానాలతో స్వాగతం నిచ్చారు.

కైరో నగరంలోని పాఠశాలలన్నిటినీ మూసివేసిన కారణంగా వీధులలో విద్యార్థులందరూ అత్యధిక సంఖ్యలో చేరారు.

విమానంలోనుంచి దిగినవెంటనే అల్జీరియన్ విప్లవనాయకులను అధ్యక్షుడు నాసరీ తదితర ప్రభుత్వాధికారులు అలింగనం చేసారు,

అల్జీరియన్ నాయకులు కాహిరా సాధంలో ప్రభుత్వ అతిథులుగా ఉంటున్నారు, అల్జీరియా ఈజిప్ట్ సంబంధాలను గురించి చర్చలు జరుగుతాయి.

అల్జీరియా ప్రవాసప్రభుత్వం ప్రథమంగా 1958లో కైరోలో వ్యవస్థాపితమైనది. నాజీంకు తమ కృతజ్ఞతను తెలిపే నిమిత్తమే అల్జీరియన్ అగ్రనాయకవర్గం ఇక్కడికి వచ్చినది.

స్వతంత్ర అల్జీరియాసోషలిస్టు ప్రధాని ఇస్లాం ధర్మాలకు అనుగుణ్యంగా అనురిస్తుందని గోన్‌బెల్లా ఇదివరకే స్పష్టం చేశారు.

ఈ విధానాల వల్లనే అల్జీరియా ఈజిప్టు దేశాలు అత్యంత సన్నిహితం కాగలవు.

విద్రోహులకు విదేశసహాయం లభించటం కల్ల

నాగాప్రాంత పాలక మండలి సభ్యుని హెచ్చరిక

కోహిమా, ఏప్రిల్ 1

సర్వస్వతంత్ర నాగారాష్ట్ర సాధన లక్ష్యంతో జరిపే విద్రోహ చర్యలలో ప్రపంచంలోని ఎక్కడికూడా సాయపడబోదని నాగా విద్రోహులకు కాశ్మీరిక పాలక మండలి సభ్యుడు హోకేషేమా హెచ్చరికి చేసారు.

కోహిమా జిల్లాలోని మెరాంగ్ కాంక్‌లో ఇటీవల ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, విద్రోహ చర్యలకు మద్దతు పొందాలని ఫిజో లండన్‌లో ప్రయత్నించి విఫలుడైనాడనీ. భారత దేశ అంతరంగిక వ్యవహారంలో ప్రపంచంలోని ఇతర దేశాల జోక్యం చేసుకోబోదని శ్రీ హోకేషే అన్నారు.

బొంబాయి, ఏప్రిల్ 1

రాష్ట్ర మంత్రి వర్గంలో చేరిన డాక్టర్ గోపాలరావు ఖేడ్కర్ స్థానే శ్రీ వినాయకరావు పాటిల్ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కొన్ని సరిహద్దు జిల్లాలను ప్రత్యేక ప్రాంతాలుగా ప్రకటన

క్రిమినల్ లా సవరణచట్టాన్ని పురస్కరించుకొని కేంద్రప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలోని కొన్ని సరిహద్దు ప్రాంతాలను క్రిమినల్ లా సవరణ చట్టం (1961) ప్రకారం ప్రత్యేక ప్రాంతాలుగా కేంద్రప్రభుత్వం నిన్న గజెట్‌లో ప్రకటించినది.

ఈ ఉత్తర్వు తక్షణమే అమలులోకి వస్తుంది.

యు. పి. లోని పిథోడీగఢ్, చమోలి, ఉత్తరకాశీ జిల్లాలు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా, హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నౌ జిల్లాలో అంతర్నేణికి అవలపైపున ఉన్న ప్రాంతంలోను ఈ ఉత్తర్వులు అమలు జరుగుతాయి.

క్రిమినల్ లా సవరణ చట్టాన్ని పురస్కరించుకొని దేశసరిహద్దులను అనుకొని ఉన్న ఏప్రాంతాన్నయినా నోటిఫైడ్ మండలంగా" ప్రకటించే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉన్నది.

అక్కడ నివసించే మినహా ఇతరు లెవరైనా అక్కడికి వేళ్ళేందుకు అనుమతి పత్రాలను పొందవలసి ఉంటుంది.

ఈ విధంగా ప్రకటితమైన ప్రాంతాలలో శాంతిభద్రతలకు, అత్యవసర శాఖల నిర్వహణకు, దేశభద్రతలకు భంగం కలిగించే వార్తలను, వదంతులను ప్రకటనలు, చేసే ప్రచారంనే వారికి క్రిమినల్ లా సవరణ చట్టం ప్రకారం మూడు సంవత్సరాలవరకూ కారాగార శిక్షలేక జరిమానా, లేక ఆ రెండూ విధించవచ్చు.

ఉగాదినాడు బ్రహ్మాండమైన విడుదల !

వీనుల విందైన సంగీతం. కనులవిందుచేసే దృశ్యాలతో నిండిన పూర్తి గేవాకలర్ తెలుగు చిత్రం

శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ సమర్పించు

సరసు వారి

శ్రీవల్లి కల్యాణం

(లేక స్వామి సుబ్రమణ్యస్వామి మహాత్మ్యం)

నటీనటులు: వర్మిని, రాగిణి శివాజీగణేశన్ చంద్రబాబు టి.ఆర్. మహాలింగం

సంగీతం టి చలపతిరావు — దర్శకత్వం టి ఆర్. రామన్న

గురువారం 5-4-62న 3-15 కి మ్యాట్నీతో ప్రారంభం

అశోక్ హైదరాబాదు * మనోహర్ సికిందరాబాదు

రోజు 3 ఆటలు : 3-15 6-30, 9-30

—వాణిలేక్—

విజయవాడకు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అసాధ్యం

కౌన్సిల్‌లో మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 31

విజయవాడ పట్టణానికి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం ప్రస్తుతం సాధ్యపడదని మున్సిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు తెలియజేశారు. ఈ విషయం తరువాత ఆలోచించబడుతుందని 1962 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రాంతం మున్సిపాలిటీల చట్టం సవరణ బిల్లుపై జరిగిన చర్చల సందర్భంలో మంత్రి ఈ విషయాలు తెలియజేశారు.

విజయవాడ మున్సిపాలిటి పునర్నిర్మాణం అవసరమైనంత కాలంవాయిదా వేసేందుకు గవర్నర్ యిచ్చిన ఆర్డినెన్సు బదులు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాన్ని యిచ్చే ఈ సవరణ బిల్లు ప్రస్తుత చట్టంలో 14వ ఉప నిబంధనను సవరిస్తూ, కౌన్సిల్ విషయంలో అదే నిబంధనలోని ఒకటవ ఉప నిబంధనతో అవకాశాన్ని కలిపిస్తుంది మంత్రి సమాధానం తరువాత కౌన్సిల్ ఈ బిల్లుకు ఆమోదించింది. చర్చా సమయాన శ్రీయుతులు ఎం ఆనందం, కొల్లా వెంకయ్య, ఐ. వదానిపన్, కె. అప్పన్న గోర ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ఈ రోజే శాసనసభచే ఆమోదించబడిన, మోటారు వాహనాల చట్టం సవరణ బిల్లుకు (1762) కూడా కౌన్సిల్ ఆమోదించింది.

ఈ బిల్లుకు కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి సారధ్యం వహించారు.



PARLE BOTTLING CO., PVT. LTD., 6-3-629, KHAIRATABAD, HYDERABAD-4. TEL. NO.: 34883.